



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 278 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 14 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 278 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 14 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# పేర్ని నాని పాపం పండింది..
# అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్
- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని తీవ్ర హెచ్చరిక
- టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత
- మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. "గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

**అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!**

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.

టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: "పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు" అని నిలదీశారు.

సీఆర్జెడ్ భూముల కేటాయింపులు: "2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి" అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

భూ సేకరణలో అవినీతి: "ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం" అని హెచ్చరించారు.

బియ్యం కుంభకోణం: "పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు" అని అన్నారు.

**బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా**

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. "2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

**అసెంబ్లీలో నిలదీస్తా**

"నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా," అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు

వివరాలు 2లో..

## మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



పెన్ పవర్ డెస్క్: ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్త పరిస్థితులపై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడులకు సంబంధించి తనకు ముందస్తు సమాచారం ఉందని తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల్లో రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ హుస్సేన్ సలామీతో సహా అనేక మంది మరణించారని చెప్పారు. ఇకనైనా ఇరాన్ తిరిగి అణు ఒప్పందంపై చర్చలకు వస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన

వివరాలు 2లో..

## లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెల్లగా ఒక్కో పథకం అమలును కొనసాగిస్తోంది. ఈ ఏడాది స్కూళ్లు తెరుచుకున్న వేళ అర్హులైన పిల్లల తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం డబ్బు జూన్ 25 నాటికి అర్హుల ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. తాను గత ప్రభుత్వంతో పోల్చితే ఏ స్కీములోనూ

వివరాలు 2లో..

## సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన
- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్
- ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ
- సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

వివరాలు 2లో..

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా చర్చా కార్యక్రమం నిర్వహించి, అనుచిత ప్రశ్నలు వేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనను తక్షణమే విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయవద్దని ధర్మాసనం ఆయనను గట్టిగా హెచ్చరించింది.తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ కొమ్మినేని శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశిస్తూ, బెయిల్ మంజూరు చేసింది.

వివరాలు 2లో..

## నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

- ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట
- కొమ్మినేని అరెస్ట్ అక్రమమని తేల్చిన సర్వోన్నత న్యాయస్థానం
- ఆయన్ను వెంటనే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ
- విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని కోర్టు స్పష్టీకరణ
- సుప్రీం తీర్పుపై వైసీపీ నేత రోజా హర్షం, రాజకీయ విమర్శలు
- నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం వంటి తీర్పని రోజా వ్యాఖ్య

వివరాలు 2లో..



## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం




- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం
- ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం
- విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి

వివరాలు 2లో..

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు..

### థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో అత్యవసర ల్యాండింగ్
- విమానంలో 156 మంది ప్రయాణికులు సురక్షితం
- బాంబు బెదిరింపు నోటు లభ్యం, దర్యాప్తు కొనసాగింపు
- విమానంలో పేలుడు పదార్థాలు లేవని ప్రాథమిక నిర్ధారణ



పెన్ పవర్ డెస్క్:థాయ్‌లాండ్‌లోని పుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఈరోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. విమానంలో బాంబు ఉందన్న బెదిరింపు రావడంతో అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెనక్కి మళ్లించి పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఏరోనాటికల్ రేడియో ఆఫ్ థాయ్‌లాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 379 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్‌కు బాంబు బెదిరింపు గురించి సమాచారం అందింది. దీంతో ఆయన వెంటనే పుకెట్‌కు తిరిగి వెళ్లేందుకు అనుమతి కోరారు. పుకెట్

వివరాలు 2లో..

## ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

- ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టిన ఇజ్రాయెల్
- అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు
- ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి
- ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం
- ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు
- తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

**'ఆపరేషన్ రైజింగ్ లయన్' వివరాలు**

శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ఆయుష్షు మూలం మనసులోనే

దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు- పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరక లేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

**ఆయుర్దాయానికి దన్ను ఇలా..**

మనం ఆయుష్షను చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షను పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

**భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?**

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు- ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే ముందుందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, ముందుందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

# పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మొదటి పేజీ తరువాయి

చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

# నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు ఊరట లభించింది. ఆయన అరెస్టును అక్రమమైనదిగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అంతేకాకుండా, శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని గారి అరెస్టును అక్రమమని సుప్రీంకోర్టు తేల్చింది. వెంటనే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో సంబంధం లేదంటూ న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీపై విషప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధంలాంటి తీర్పు" అని రోజా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది.విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధృవీకరించారు.

ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు.ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- మొదటి పేజీ తరువాయి

కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రక్రియలను సంబంధిత ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా కొమ్మినేని తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ... సాక్షి ఛానల్ లో చర్చ సందర్భంగా కొమ్మినేని మహిళల పట్ల ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని... చర్చలో పాల్గొన్న ఒక ప్యానలిస్ట్ ఆ వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు స్పందిస్తూ... పిటిషనర్ చేయని వ్యాఖ్యలకు ఆయనను ఎలా అరెస్ట్ చేస్తారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గిని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా రోహత్గి స్పందిస్తూ... ప్యానలిస్ట్ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా ఆయనను ప్రోత్సహించేలా కొమ్మినేని వ్యవహరించారని... గట్టిగా నవ్వుతూ ఉన్నారని చెప్పారు.

ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం... కొమ్మినేనికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇతరులు చేసిన తప్పుకు ఆయనను అరెస్ట్ చేయడం సరికాదని స్పష్టం చేసింది.

# మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

- మొదటి పేజీ తరువాయి

దాడుల్లో అమెరికా పాల్గొనలేదని క్లారిటీ ఇచ్చారు.

"ఇప్పటికే ఇరాన్?లో చాలా మరణాలు, విధ్వంసం జరిగింది. కానీ ఈ మారణహోమాన్ని అంతం చేయడానికి ఇంకా సమయం ఉంది. ఇరాన్ ఇప్పటికైనా అణు ఒప్పందం చేసుకోవాలి. లేదంటే ఆ తర్వాత జరిగే దాడులు అత్యంత భయంకరంగా ఉంటాయి. ఇరాన్?లో ఒక మిగిలదు. ఒకప్పుడు ఇరాన్ సామ్రాజ్యంగా పిలువబడే దానిని కాపాడుకోవాలి" అని ట్రంప్ హెచ్చరించారు. ఇప్పటికే ఒప్పందం చేసుకోవాలని ఇరాన్?కు ఒక చాన్స్ ఇచ్చామని.. కానీ వారు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారన్నారు.ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఆయుధాలను అమెరికా తయారు చేస్తుందని, వాటిలో చాలా ఆయుధాలు ఇజ్రాయెల్ వద్ద కూడా ఉన్నాయని తెలిపారు. గతంలో కొంతమంది ఇరానియన్ తీవ్రవాదులు రెచ్చిపోయి మాట్లాడారు. కానీ చివరకు ఏమి జరగబోతోందో వారికి తెలియదు. వాళ్లందరూ ఇప్పుడు చనిపోయారని అన్నారు.ఇరాన్ తీసుకునే ఏ చర్యనైనా అమెరికా నిశితంగా గమనిస్తోందని తెలిపారు. అమెరికా తనను తాను రక్షించుకోవడంతో పాటు ఇజ్రాయెల్‌ను రక్షించుకోవడానికి సిద్ధంగా ఉందని నొక్కిచెప్పారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన దాడులను 'అద్భుతం' అని ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పరిమితం చేయాలని ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. కాగా, శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టి ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక కమాండ్ కేంద్రాలతో సహా దాదాపు 100 లక్ష్యాలపై మెరుపు దాడులు చేసింది. ఈ దాడిలో ఇరాన్ సైనిక, శాస్త్రవేత్తలకు చెందిన అనేక మంది అగ్ర నాయకులు కూడా మరణించారు. ఆరుగురు ప్రముఖ న్యూక్లియర్ సెంటిస్టులు మృతి చెందారు.

# ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు.. థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- మొదటి పేజీ తరువాయి

విమానాశ్రయ అధికారులు తక్షణమే స్పందించి, ఎయిర్‌పోర్ట్ కంటింజెన్సీ ప్లాన్‌ను అమలులోకి తెచ్చారు. బాంబు బెదిరింపుల సమయంలో అనుసరించాల్సిన నిర్దేశిత అత్యవసర నిబంధనల ప్రకారం ప్రయాణికులందరినీ సురక్షితంగా విమానం నుంచి దించివేసి, సురక్షిత ప్రాంతానికి తరలించారు.అనంతరం అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక సోదాల్లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని తాజా సమాచారం ద్వారా తెలిసింది. అయితే, విమానంలో ఒక బాంబు బెదిరింపు నోటు దొరికిందని అధికారులు ధ్రువీకరించారు. ఆ నోటును ఎవరు రాశారు, దానిని ఎవరు గుర్తించారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నోటును కనుగొన్న ప్రయాణికుడిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం.

గత కొంతకాలంగా భారతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలకు నకిలీ బాంబు బెదిరింపులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. గతేడాది తొలి పది నెలల్లోనే దాదాపు 1,000 వరకు ఇలాంటి తప్పుడు కాల్స్, సందేశాలు అందాయని, ఇది 2023లో నమోదైన సంఖ్య కంటే దాదాపు పది రెట్లు ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగించింది.రవాణా మంత్రిత్వ శాఖ మరియు ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు.

# సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- మొదటి పేజీ తరువాయి

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు.ద

వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

# లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!

- మొదటి పేజీ తరువాయి

తక్కువ సొమ్ము లబ్ధిదారులకు అందించటం లేదని కూటమి సర్కార్ చెబుతోంది. ఇప్పటికే అప్పుల భారంతో మునిగిపోయామని అయినప్పటికీ తమ శక్తికి మించి హామీల అమలు కోసం పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఇప్పటికే అనేకమార్లు సీఎం చంద్రబాబు ప్రకటిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పథకాల భారాన్ని తగ్గించేందుకు అడుగులు వేస్తోందని వెల్లడైంది. ఖజానాపై భారం తగ్గించేందుకు ఏపీలో వివిధ ప్రభుత్వ పథకాలను పొందుతున్న లక్షన్నర మంది ప్రభుత్వ ఉద్యోగులను లబ్ధిదారుల జాబితా నుంచి గుర్తించి తొలగించేసింది. దీంతో ఒక్కసారిగా ఉద్యోగులు షాక్ అవుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులుగా చేరి అనేక పథకాల ప్రయోజనాలను పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసిందా అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం అనర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు లొసుగులను ఉపయోగించుకుని పథకాలను పొందుతున్నారని భావించటంతో అలాంటి వారిని ఏరిపారేయాలని స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బందికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రానున్న కాలంలో మరింత మందిని ఇలా గుర్తించి పథకాలకు అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం కేవలం అర్హులకు మాత్రమే పథకాలను అందించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కొంత మేరకు తగ్గించవచ్చని భావించటమే ప్రస్తుత పరిణామాలకు కారణంగా తెలుస్తోంది. త్వరలోనే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ కూడా స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో బడ్జెట్లో దానికి కోసం కేటాయింపులకు తగ్గట్టుగా ఆదాయాలను సమకూర్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతోందనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మారటం కొందరిని ఆవేదనకు గురిచేస్తోంది.

# ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

- మొదటి పేజీ తరువాయి

వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

**మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు**

ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్-అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

**అణు శాస్త్రవేత్తల మరణం**

ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్హీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీడౌన్ అబ్బాసీ ఉన్నారు.

**వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!**

వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్లు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

**ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు**

ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.



# చినుకు పడితే... చిత్తడే!

## పొదిలిలో రోడ్ల పరిస్థితి అధ్వానం
## పట్టించుకోని అధికారులు -విమర్శలు గుప్పిస్తున్న ప్రజలు

**పొదిలి, పెన్ పవర్, జూన్ 13**

పొదిలిలో చినుకు పడితే చిత్తడిగా మారుతుంది చిన్న వర్షం కురిసిన పట్టణంలో రోడ్ల మీద నడిచే పరిస్థితి కనిపించడం లేదంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు జిల్లాకు నడి కూడలి ప్రాంతమైన పొదిలి పట్టణంలో రోడ్ల పరిస్థితిని ఒకసారి జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు చూస్తే ఇక్కడి ప్రజల బాధలు అర్థమవుతా య పలువురు అంటున్నారు పట్టణంలోని ప్రధాన రోడ్లు కూడా గుంటలు తో నిండి, కొద్దిపాటి వర్షానికి చెరువులను మరిపిస్తున్నాయని పలువురు ఆక్షేపిస్తున్నారు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పొదిలి పట్టణ మీదుగా వెళు తున్నప్పటికీ, ఇక్కడి రోడ్ల పరిస్థితిని వారు పట్టించుకోవడం లేద నే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్లే రోడ్డును చూస్తే, వాహనదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఇదే విధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ, పట్టించుకోవాల్సిన పాలకులు, అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని పట్టణంలోని రోడ్ల పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

# పిట్టకాయగుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వర్తించని తల్లికి వందనం పథకం

### 134 విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల నిరాశ
### తమ తప్పు లేదంటున్న హెచ్ఎం మరియు సచివాలయ ఉద్యోగులు



**బేస్తవారపేట, పెన్ పవర్ జూన్ 13**

రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమో, లేక జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమా..? స్థానిక డిజిటల్ అసిస్టెంట్ అలసత్వము తెలియదు కానీ ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పిట్టకాయ గుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించిన తల్లికి వందనం పథకం అమలు కాలేదు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిట్ట కాయ గుల్లలో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు 134 మందికి అర్హుల జాబితాలోనే పేరు లేకపోవడంతో విద్యార్థులతోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. అదే గ్రామానికి చెందిన ఇతర ప్రాంతాలలో నీ ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న వారికి తల్లికి వందనం అర్హుల జాబితాను స్థానిక సచివాలయంలో డిస్ప్లే చేశారు. ఆ జాబితాలో పిట్టకాయ గుళ్ళ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి ఎ ఒక్కరి పేరు లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ ను మరియు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ను నిలదీశారు. ఇందులో తమ తప్పు ఏమీలేదని పైనుంచి వచ్చిన జాబితానే తాము డిస్ప్లే చేశామంటూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అయితే రాష్ట్రస్థాయి లో ఉన్న కమిషనర్ ఆఫ్ స్కూల్




ఎడ్యుకేషన్ అధికారులు పిట్టకాయ గుల్ల స్కూలుకు సంబంధించిన యుడైస్ కోడ్ 28183301507 నెంబర్ ను డౌన్లోడ్ చేయకపోవడంతో తల్లికి వందనం పథకం వర్తించకపోయి ఉండొచ్చు అని స్థానిక అధికారులు చర్చించుకుంటున్నారు. పిట్టకాయ గుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిట్టకాయ గుల్ల జేసీ అగ్రహారం వంగపాడు తదితర గ్రామాలకు చెందిన 134 మంది అర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తించలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పిట్టకాయగుల్లగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తించేలాగున చర్యలు తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 13**

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ తెలిపారు మండలంలోని కోవిలంపాడు గ్రామాలో శు క్రవారం యస్ టి కాలనీలో షేక్ నాయబ్ రసూల్ ఆధ్యక్షతన శాఖ గ్రామసభ జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా యస్ కె వై పెదమస్తాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కార్మికుల కొరకు పేద ప్రజల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశంలో ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల హక్కులు సాధించిందని, భారతదేశంలో స్వాతంత్రం వచ్చి దాదాపు 90 సవత్సరాలు గడిచినప్పటికీ కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఎన్నో సంవత్సరాలు పరిపాలించిన ఇంకా దేశంలో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, పేద కుటుంబాలు పిల్లలను అప్పుచేసి చదివించిన ఉద్యోగాలు లేక ఉపాధి లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకం లో ప్రకటించిన నిరుద్యోగ భృతి అమలు చేయాలని కోరారు అలాగే సూపర్ సిక్స్ లో మేనిఫెస్టోలో ప్రకటించిన 50 ఏళ్లు పూర్తయిన ఎస్సీ, ఎస్టీ, బీసీలందరికీ పెన్షన్ ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.మహిళలకు ఆడబిడ్డ నిధి ఇవ్వాలని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం, రైతులను ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లను ఆంక్షలు లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని నిరుపేదలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వము తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు . ఎన్నికల సమయంలో ప్రకటించిన వాగ్దానాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఆచరణలోకి రాలేదని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. భారత కమ్యూనిష్టు పార్టీ నేటికి వంద సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా జిల్లా మహాసభ దర్శిలో జూన్ 21.22.23 తేదీలలో జరుగుతున్నాయని అలాగే రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఆగస్టు 23.24.25 తేదీలలో జరుగుతున్న సందర్భంగా ఆగ్గష్టు 23 న జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ జరుగుతుందని బహిరంగసభకు మేధావులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జాయింట్ కార్యదర్శి యస్ కే వై మౌ లాలి, యం. గోవిందు, నారాయణ, నర్సయ్య, అదేమ్మ, సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా





### వ్యాపార కేంద్రాలుగా మారిన ప్రైవేట్ పాఠశాలలు
### రూ. వేలకు వేలు ఫీజుల దోపిడీ
### పాఠశాలలు తెరవకముందే పుస్తకాల వ్యాపారం
### తల్లిదండ్రులను ముక్కుపిండి వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలు
### రూ. వెయ్యి విలువ కూడా చేయని పుస్తకాలకు రూ.4500 నుంచి రూ.11 వేల వరకు వసూళ్లు
### యూనిఫాం, బెల్టుల పేరుతో వసూళ్లు
### పాఠశాలలోనే కొనాలంటూ నిబంధనలు
### నిద్ర పోతున్న విద్యా శాఖ అధికారులు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జూన్ 13:**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వేసవి సెలవులు ఇంకా పూర్తికాక ముందు నుంచి ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ల దందా ప్రారంభించింది. ప్రభుత్వం ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో అడ్మిషన్లను తీసుకునేందుకు అనుమతులు ఇవ్వలేదు. ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయి. ప్రైవేటు పాఠశాలల్లో గత ఏడాది చేరిన విద్యార్థులు ముందు తరగతికి ముందే పాఠ్య పుస్తకాలు కొనాలని చెబుతూ పుస్తకాల వ్యాపారం ప్రారంభించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇలా అక్రమ వ్యాపారం చేసేకన్న పుస్తకాల వ్యాపారం చేసుకుంటే సరిపోతుంది అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యార్థుల వద్ద నుండి కనీసం వెయ్యి రూపాయల నుండి 1500 వరకు ఖర్చు అయ్యే పుస్తకాలు సుమారు 12 వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. రూ. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ మళ్లీ పుస్తకాల ద్వారా అందిన కాడికి దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ముక్కు పిండి మరి పాఠ్యపుస్తకాల పేరుతో అందినకాడికి దోచుకుంటున్నారు. గతంలో ప్రైవేట్ స్కూళ్లలో ట్యూషన్ ఫీజు మాత్రమే తీసుకునేవారు. పుస్తకాలలో వచ్చే ఆదాయాన్ని గమనించిన యాజమాన్యాలు మెటీరియల్ పేరిట నోట్ బుక్స్ తో పాటు సకలం వారే అందజేస్తూ బయట బుక్ షాప్ లో తక్కువ రేటుకు దొరికే పుస్తకాలు ప్రస్తుతం యాజమాన్యం పుస్తకాల వ్యాపారంగా మార్చి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మాత్రం తేలు కుట్టిన దొంగలాగా చూస్తూ ఉన్నారు. ప్రకాశం జిల్లాలో 1079 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. నెల్లూరు బాపట్ల జిల్లాలలో సుమారు 1500 నుంచి 1800 వరకు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మండల కేంద్రాలకు సమీపంలో ఉన్న గ్రామాల నుండి విద్యార్థిని, విద్యార్థులు నాణ్యమైన విద్య అభ్యసించేందుకు ప్రైవేటు పాఠశాలపై ఎక్కువ మక్కువ చూపిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రైతులు, వ్యవసాయ కూలీలు వారి పిల్లలను మా పిల్లలు మాలాగా రైతు, కూలీ పనులు చేయకూడదని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేయాలని దృఢ సంకల్పంతో బాగా చదివించాలని ప్రైవేటు పాఠశాలల్లో రూ. వేలకు వేలు ఫీజులు కడుతూ పాఠశాలల్లో చేరుస్తున్నారు. అయితే ఈ ప్రైవేట్ పాఠశాలల్లో అనుమతులు లేని నర్సరీ, ఎల్కేజి, యూకేజీ తరగతులు నిర్వహిస్తూ ఉండటం ఈ తరగతులు. చదివే విద్యార్థులకు రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు వసూళ్ళు చేస్తున్నారు. కొందరు ప్రైవేట్ పాఠశాలల యజమానులు 1వ తరగతి నుండి ఇలా 10వ తరగతి వరకు రూ.30 వేల నుండి రూ.60 వేల వరకు ఫీజులు వసూళ్ళు చేస్తున్నారు. పుస్తకాలు పేరుతో రూ.4500 నుండి రూ.15 వేల వరకు వసూళ్ళు చేస్తూ అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో జరిగే అక్రమ ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లాలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## – సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 13**

సూపర్ సిక్స్ వంటి పథకాలు ఇంటింటికి అమలుచేస్తామని హామీ ఇచ్చి టిడిపి భారీ మెజారిటీ సాధించిందని, గత ప్రభుత్వం కంటే అధిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రజలు విశ్వాసం పెంచుకొని,అనంతరం ఆచరణలో ఆ ప్రయత్నం చేయకపోవడం వల్ల ప్రజల విశ్వాసాన్ని పొందలేక పోయినట్లు సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం నాడు సుందరయ్య భవన్ లో; కూటమి ఏడాది పాలన పై ప్రచురించిన బుక్ లెట్ ను; ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవీ కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు లతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు రమాదేవి వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న; సందర్భంగా సపరిపాలన అందించినట్లు చెప్పుకుంటుందని,ప్రజలు అటువంటి సంతృప్తి వ్యక్తం చేయడంలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. 56శాతం ఓట్లతో అత్యధిక స్థానాలు దక్కించుకున్న; టిడిపి; మంచి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు ఎదురు చూసారని తెలిపారు. కేంద్రంలో; 400 సీట్లు ఆశించిన బిజెపి టిడిపి సీట్ల పై ఆధారపడి పరిపాలన చేయవలసిన పరిస్థితి లోకి నెట్టబడిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్రానికి కావలసిన వనరులు రాబట్టుకోవడం, విభజన హామీలు అమలుకు కేంద్రం పై వత్తిడి తెచ్చి రాష్ట్ర; అభివృద్ధికి; ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు భావించారు. ఆచరణలో ఆ ప్రయత్నం జరగలేదన్నారు. కూటమి రాష్ట్ర; ప్రజలు విశ్వాస్వాన్ని దెబ్బ తీసిందన్నారు. రైతు భరోసా ఇస్తామన్న హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. 60 శాతం పైగా ప్రజలు ఆధార పడిన వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి సంపదను ఎలా సృష్టిస్తారని ప్రశ్నించారు?వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు కల్తీ విత్తనాల కంపెనీల చేతుల్లో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీ కి అందించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. పొగాకు కొనుగోలు జరగక; రైతుకు; గిట్టుబాటు ధర లభించక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బర్లీ పొగాకుకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదు. రాష్ట్రం లో సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రభుత్వం దెబ్బతీసినట్లు విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల్లో; ఆడబిడ్డ పథకం 18 ఏళ్ల పై బడి; 50 ఏళ్ల లోపు వయోజన మహిళలకు ఆర్థిక సహాయం రూ 1500 ఇస్తామని అమలు చేయలేదని, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు గృహిణులకు ఆర్థిక స్వావలంబన అందించినట్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని నమ్మారన్నారు.కాగా; చంద్రబాబు పి 4 పేరుతో ఎవరికైతే ఈ పథకం అవసరమో అటువంటి వారికి; అమలు చేస్తామని మాటమార్చటం మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. 2014 లో ఇదే ప్రభుత్వం డ్వాక్రా రుణాలు రద్దు హామీ నెరవేర్చక పోవడంతో డ్వాక్రా మహిళల ఆగ్రహానికి గురైన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటికీ వయోజన మహిళలు ఈ పథకం కోసం ఎదురు చూస్తున్నారని, పి 4 పేరుతో కార్పొరేట్ కంపెనీలు ఇచ్చే దయా దాక్షిణ్యాలపై ఆధారపడేలా చేసే ప్రక్రియను చేపట్టడం మహిళలను మరోసారి మోసగించడమేనని ఆరోపించారు. లక్షలాది ఉద్యోగాలు అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఇదిలా ఉండగా రాష్ట్రం లో మహిళకు రక్షణ లేకుండా పోతుందన్నారు,దీనికి కారకులు ఎవరు అనేది గుర్తించాలని, రాజకీయపార్టీల్లోని అనైతికతా, మద్యపానమా, అశ్లీల మాధ్యమాల ప్రచారమా, ఎవరు బాధ్యత వహించాలి అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వీటన్నింటి పై దృష్టి సారించి మహిళకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని; వారు కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మాబు తదితరులు మాట్లాడారు.




# ఈ నెల 14 నుండి విద్యార్థులకు బస్ పాసులు జారీ

### డి ఎమ్ చంద్రశేఖర్



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 13**

గిద్దలూరు ఆర్టీసీ డిపో పరిధిలో విద్యార్థుల బస్ పాసు కొరకు నూతన సాఫ్ట్ వేర్ రూపొందించిందని, సాఫ్ట్ వేర్ ఇన్స్టాల్ చేసే ప్రక్రియ సాగుతున్న నేపథ్యంలో ఈనెల 12,13వ తేదీలు రెండు దినాలు విద్యార్థులకు బస్సు పాసులు అందించే సాఫ్ట్ వేర్ తాత్కాలికంగా నిలుపు వేయడం జరుగుతుందని డి ఎమ్ చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం 14వ తేదీ నుంచి బస్సు పాసుల జారీ ప్రక్రియ అందుబాటులో ఉంటుందన్నారు.ఈ విషయాన్ని విద్యార్థులు , వారి తల్లిదండ్రులు గమనించి సహకరించగలరని ఆర్టీసీ డిపో మేనేజర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ద్వారా కూడా బస్సు పాసుల రిజిస్ట్రేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ రిజిస్టర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిఎం తెలిపారు.

# నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన డి.అనిల్ కుమార్



**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 13**

త్రిపురాంతకం మండలం లో త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నూతన కార్యనిర్వహణాధికారి గా డి అనిల్ కుమార్ నూతన బాధ్యతలు తీసుకోవడం జరిగినది ఈ సందర్భంగా ఈవో ముందుగా కొండపైన ఉన్న శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారిని మరియు శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చక స్వాములు ఈవో ను ఆశీర్వదించినారు. మర్యాదపూర్వకంగా దేవస్థానం చైర్మన్ మరియు సిబ్బంది పరిచయం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వీరి వెంట ఈవో డి రజని కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగ సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### ఎన్నికల అధికారి జి రవీంద్రానాథరెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 13**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం బేస్తవారిపేట మండల శాఖ ఎన్నికలు ఈనెల 28వ తేదీ నిర్వహించుటకు నోటిఫికేషన్ శుక్రవారం విడుదల చేసినట్లుఎన్నికల అధికారి రాష్ట్ర కార్యదర్శి జి. రవీంద్రనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యవర్గంలో అధ్యక్షుడు, సహాధ్యక్షులు2,ఉపాధ్యక్షులు4,ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీలు3,ఆర్గనైజింగ్ సెక్రటరీ1,కోశాధికారి1, పదవులకు ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు.షెడ్యూల్...ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ.12 గంటల నుండి ఒంటిగంట వరకు ఉపసంహరణ.1.00గంట నుండి 3.00 గంటల వరకు ఓటింగ్.తదుపరి కౌంటింగ్ నిర్వహించబడునని ఎన్నికల అధికారి జీ.రవీంద్రనాధారెడ్డి తెలిపారు. ఎన్నికల సహాయాధికారిగా ఎం. ఏ. రంగయ్య , పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు విశ్వరూప చారి హాజరవుతారని ఆయన తెలిపారు.

# కొమరోలు వెలుగు కార్యాలయానికి సీసీగా అల్లం చిన్న వెంకటేశ్వర్లు

### గిద్దలూరు వెలుగు కార్యాలయం నుంచి కొమరోలుకు బదిలీ






**కొమరోలు పెన్ పవర్ జూన్ 13**

కొమరోలు లోని వెలుగు కార్యాలయానికి సీ సీగా అల్లం చిన్న వెంకటేశ్వర్లు నియమించారు. ఆ మేరకు ఆయన శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గిద్దలూరు వెలుగు కార్యాలయంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న అల్లం చిన్న వెంకటేశ్వర్లును బదిలీపై కొమరోలు లోని వెలుగు కార్యాలయానికి నియమించారు .కొమరోలు ఏపిఎం రఘునాధ బాబు కు జాయినింగ్ రిపోర్ట్ అందజేయగా, ఆయన అల్లం చిన్న వెంకటేశ్వర్లుకు తాటిచెర్ల క్లస్టర్ కేటాయించారు. కొమరోలు వెలుగు కార్యాలయం పరిధిలో కొమరోలు, రెడ్డి చర్ల, రాజుపాలెం ,తాటిచెర్ల క్లస్టర్లు ఉన్నాయి. అయితే కొమరోలు క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా జక్కుల స్వప్న, రాజుపాలెం క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గావై. మోష పనిచేస్తున్నారు. ఇక ఖాళీగా ఉంటున్న రెడ్డి చర్ల, తాటిచెర్ల క్లస్టర్లకు ఇన్చార్జిలుగా స్వప్న మోష పనిచేస్తున్నారు. కాగా ఖాళీగా ఉంటున్న తాటిచెర్ల క్లస్టర్ కు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా అల్లం చిన్న వెంకటేశ్వర్లు నియమించబడడంతో కొమరోలు మండలంలో ముగ్గురు సీసీలు పనిచేస్తున్నట్లు అయింది .ఇక రెడ్డి చెల్లె క్లస్టర్ కు ముగ్గురు సీసీలలో ఒకరు ఇన్చార్జిగా పనిచేస్తారు. అల్లం చిన్న వెంకటేశ్వర్లు 2004 నుంచి 2008 వరకు కొమరోలు లోని వెలుగు కార్యాలయంలో మాస్టర్ బుక్ కీపర్ గా పనిచేశారు. అల్లం చిన్న వెంకటేశ్వర్లు కొమరోలుకు సీసీగా నియమించడం పట్ల ఏపిఎం రఘునాధ బాబు, అకౌంటెంట్ సౌమ్య, సీసీలు స్వప్న, మోష తో పాటు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, వి ఏ ఓ లు, పొదుపు సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆముదాలపల్లిలో మెడికల్ సర్వే



**పొదిలి, పెన్ పవర్, జూన్ 13**

మండలంలోని ఆముదాల పల్లి గ్రామంలో ఒంగోలు మెడికల్ కాలేజీకి చెందిన మెడికోలు శుక్రవారం నాడు మానిటరింగ్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజలకు అవసరమైన అన్ని ఆరోగ్య పరీక్షలను జరిపారు అలాగే అవసరమైన వారికి వైద్య సలహాలను అందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ సృజన, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుమల రావు, వైద్యాధికారులు సుగున్ కుమార్, శరత్ చంద్ర, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్స్ తదితరులు పాల్గొన్నారు.



# వలేటివారిపాలెం నూతన ఏఓగా శేషారెడ్డి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 13**

వలేటివారిపాలెం మండల నూతన వ్యవసాయ అధికారి(ఏఓ)గా కె.శేషారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని 6,008 మంది రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం కింద రూ.2వేలు కలిపి జులైలో రూ.7 వేలు జమవుతుందని చెప్పారు.

# బేస్తవారిపేట వ్యవసాయ అధికారిగా అబ్దుల్ రఫీక్



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 13**

బేస్తవారిపేట వ్యవసాయ అధికారిగా అబ్దుల్ రఫీక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.రాచర్ల వ్యవసాయ అధికారి విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ రఫీక్ గురువారం బేస్తవారిపేటకు బదిలీ అయ్యారు. బేస్తవారిపేట లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారిని జక్కం మెరిసి గిద్దలూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సాంకేతిక వ్యవసాయ శాఖ అధికారినిగా బదిలీ అయ్యారు. శుక్రవారం బదిలీపై వెళ్తున్న జక్కం మెర్సీ నుండి అబ్దుల్ రఫీక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో

# ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం







**పెద్దదోర్నాల, పెన్ పవర్ జూన్ 13**

కిమ్స్ హాస్పిటల్ కర్నూలు మరియు బట్టు విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పెద్దదోర్నాలలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా నియమించబడిన వైద్యులు డా. జి. శ్యాంప్రసాద్ రెడ్డి. బిపి, షుగర్ టెస్టులు, ఈసీజీ, 2డి ఎకో, ఉచిత కన్సల్టేషన్ వంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల కోసం మండల పరిధి ప్రజలు భారీగా హాజరై సేవలు పొందారు. డాక్టర్ శ్యాంప్రసాద్ రెడ్డి ఓపికగా ప్రతి రోగిని .పరిశీలించి, అవసరమైన మందులు వ్రాసి ఇచ్చారు. ఆరోగ్య .సంబంధిత సందేహాల నివృత్తికి ప్రజలు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని సూచించారు: 91212 98986 / 79974 06440 150 మందికి వైద్య బస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారిలో బట్టు విద్యాసంస్థల యాజమాన్యంకు చెందిన బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డి, బట్టు రిత్విక్ రెడ్డి, అలాగే తెలుగుదేశం పార్టీకి చెందిన యర్రగొండపాలెం ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జున రెడ్డి, షేక్ మాబు, మౌలాలి, చంటి తదితరులు ఉన్నారు.

## నూతన ఏడిగా చెన్నకేశవ



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 13**

వలేటివారిపాలెం పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ గా డాక్టర్ చెన్నకేశవులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన బదిలీల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం వైద్యసాల నుండి బదిలీ పై ఇక్కడ కు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ బ్రహ్మయ్య అద్దంకి పశువైద్యాశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్న కేశవులు మాట్లాడుతూ 'తాను లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో గతంలో వైద్యాధికారి గా పనిచేసానని ఇప్పుడు మరళ ఈ రెండు మండలాలకు కలిపి సహాయ సంచాలకులు గా రావటం సంతోషం గా ఉందన్నారు. పశుపోషకులు అందరు తనకు గతంలో చాలా బాగా సహకరించారని ఇప్పుడు కూడా పశువైద్య సేవలు సిబ్బంది ద్వారా వారికీ చేరవేస్తానని తెలిపారు. గోకులం షెడ్డులు, పశుగ్రాస ల సాగు, పశువులకు అంటువ్యాధులు రాకుండా ముందస్తు టీకాలు చేయించి, పశుపోషకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను ఇక్కడకి రావటానికి సహకరించినప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## విమాన ప్రమాదం పై కృష్ణారావు దిగ్భ్రాంతి



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 13**

గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపాని మరణం బాధాకరమని మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ టీవీ కృష్ణరావు అన్నారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని బి.జె మెడికల్ కాలేజీ మెస్ పై విమానం కూలడం తో విమానం లోని ప్రయాణికుల తో పాటు మెస్ లోని మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసిందన్నారు. 242 మంది తమ ప్రాణాలు కోల్పోవడం కలచి వేసిందని చెప్పారు. ఘటన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉంటాయని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఒక ప్యాకెట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల

# పిల్లలకి తల్లికి వందనం నగదు అందించాలి

### ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలి

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జూన్ 13**



రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న పొరుగు సేవలు ఉద్యోగుల పిల్లలకు కూడా ప్రభుత్వం అందించే తల్లి వందనం నగదు అందజేయాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, కోశాధికారి పిబి బాలసుబ్రమణ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అలాగే కూటమి ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా తల్లికి వందనం పథకంలో ఔట్సోర్సింగ్ అందరిని అనర్హులుగా చూపడంతో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ శుక్రవారం విజయవాడలో పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆప్కాస్ వ్యవస్థ వచ్చినప్పటి నుండి సి ఎఫ్ ఎం ఎస్ కు ఆధార్ జత చేయడంతో ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగిగా చూపిస్తుంది. దీంతో ప్రభుత్వ పథకాలన్నీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోల్పోవడం జరిగింది అని అన్నారు. తాజాగా తల్లికి వందనం పథకం ఔట్సోర్సింగ్ ఉద్యోగి పిల్లలకు వర్తింపజేయక వీరిని అనర్హులుగా గుర్తించారు అని అన్నారు. రేషన్ కార్డులు, తల్లికి వందనం పాటు ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కోరుతున్నట్లు తెలిపారు. ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు ఎన్నికల వాగ్దానంలో భాగంగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటించింది అని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చూపిన విధంగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ తల్లికి వందనం తో పాటు అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ప్రభుత్వాన్ని కోరారు. చాలీచాలని వేతనాలతో అంకితభావంతో కష్టపడి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తుండగా ప్రభుత్వ పథకాలు నిలిపివేసిన కారణంగా ఆర్థిక భారం ఏర్పడి నష్టపోవాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బాధలను ఆలకించి ప్రస్తుతం అందరితో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా తల్లికి వందనం నగదు మంజూరు చేస్తూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా అర్హత కల్పించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది ఈమేరకు గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు తల్లికి వందనం ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు వినతి పత్రాలు సమర్పించారు.

## జిల్లా యోగాంధ్ర వ్యాస రచన పోటీల్లో పొదిలి మునిసిపాలిటీ ఫస్ట్



**పొదిలి, పెన్ పవర్, జూన్ 13**

యోగేంద్ర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాడు జిల్లా కేంద్రమైన ఒంగోలులో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పొదిలి మున్సిపాలిటీకి ప్రథమ స్థానం దక్కింది పొదిలి నగర పంచాయతీకి చెందిన బద్దిగం కావ్య శ్రీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది ఈ సందర్భంగా కావ్య శ్రీ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించింది ఈ సందర్భంగా పొదిలి మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి వ్యాసరచన పోటీల్లోమొదటి స్థానం దక్కించుకున్న కావ్య శ్రీ ని స్వీటు తినిపించి, ప్రత్యేకంగా అభినందించారు రాష్ట్రస్థాయిలో కూడా జరిగే వ్యాసరచన పోటీల్లో కావ్య శ్రీ మొదటి స్థానం దక్కించుకోవాలని కమిషనర్ నారాయణరెడ్డి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్ వి ఐ టి డైరెక్టర్ జక్కం రేణుక రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనిగర్ల నాగరాజు

# పుట్టినరోజు వేడుకలు






**కందుకూరు పెన్ పవర్, జూన్ 13:**

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన కేకు నాగరాజు తో కట్ చేయించి పార్టీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సెల్ ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో తన పుట్టినరోజులు వేడుక జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, పొడపాటి మహేష్, మేకల మాల్యాద్రి, పోలుగంగు కృష్ణ, చిత్తారి మల్లికార్జున, చందూరి శ్రీను, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకట కృష్ణ, గుమ్మా శివ, పసుపులేటి రమణయ్య, అత్తింటి శ్రీనివాసులు, మన్నం కృష్ణ, రామరాజు, శేఖర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఏవోగా బాధ్యతలు చేపట్టిన బి.సంగమేశ్వర్ రెడ్డి

**త్రిపురాంతకం పెన్ పవర్ ,జూన్ 13**

త్రిపురాంతకం మండల వ్యవసాయ శాఖ అధికారిగా బి.సంగమేశ్వర్ రెడ్డి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి గ్రామం సందర్శించి రైతుల కష్టాలు తెలుసుకొని వ్యవసాయ శాఖ తరపున సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని కోరారు . ప్రతి రైతు వ్యవసాయ సూచనలు పాటించాలని కోరారు.



## పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ



**పుల్లలచెరువు పెన్ పవర్ జూన్ 13**

పుల్లలచెరువు గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య సేవలందిస్తున్న కార్మికులకు యర్రగొండపాలెం ఏపీజీఈఏ అధ్యక్షులు ఎస్కే జానీబాషా ఆధ్వర్యంలో బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జానీ బాషా మాట్లాడుతూ స్వచ్ఛత పరిరక్షణలో తమ పాత్రను నిర్వర్తిస్తున్న కార్మికులకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల అభ్యున్నతికి అధికారులు క్షేత్రస్థాయిలో తరచూ వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ లో జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించండి

**మంత్రి కొల్లు రవీంద్రను కోరిన మచిలీపట్నం మీడియా మిత్రులు.**

**మీడియా మిత్రుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర.**

**ఫీజు రాయితీకై కలెక్టర్ అండార్స్ చేసిన మంత్రి - కొల్లు**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం జూన్ 13**

జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని మచిలీపట్నం మీడియా మిత్రులు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో తక్షణమే ఫీజు రాయితీ ఉత్తర్వులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. అలాగే 6వ తరగతి పైబడిన జర్నలిస్టుల పిల్లలకు విద్యాశాఖ ద్వారా ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మచిలీపట్నం మీడియా మిత్రుల విజ్ఞప్తిపై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. ఫీజు రాయితీ, పాఠ్య పుస్తకాల పంపిణీ చేసే కలెక్టర్ కు అండార్స్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇందుకు మీడియా మిత్రులు మంత్రి రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 18న ఎస్బీఐ ఆవరణలో బ్లడ్ డోనేషన్ క్యాంప్

**మేనేజర్ ఎం సతీష్ కుమార్**




**మాచర్ల జూన్ 13 (పెన్ పవర్)**

జూలై 1 ఎస్బిఐ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకోని స్థానిక ఎస్బిఐ మెయిన్ బ్రాంచి ఆవరణలో ఈ నెల 18న బ్లడ్ డోనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మేనేజర్ ఎం సతీష్కుమార్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో శుక్రవారం సతీష్కుమార్ మాట్లాడుతూ 1806కు ముందర బ్యాంక్ ఆఫ్ కలకత్తా, బ్యాంక్ ఆఫ్ మద్రాస్, బ్యాంక్ ఆఫ్ బెంగాల్లు ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 1806లో ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పిడిన బ్యాంక్లో పై 3 బ్యాంక్లను విలీనం చేసినట్లు తెలిపారు. దేశ స్వాతంత్రం తరువాత 1955లో పార్లమెంట్ చట్టం ద్వార ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జూలై 1కి ఎస్బిఐ ఏర్పడి 70 సంవత్సరాలు. ఈ నేపధ్యంలో దేశ వ్యాప్తంగా రెడ్ క్రాస్ సోసైటి సహకారంతో 70 వేల యూనిట్స్ బ్లడ్ సేకరించేందుకు తమ బ్యాంక్ నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న బుధవారం ఉదయం మెయిన్ బ్రాంచి ఆవరణలో రెడ్ క్రాస్ సోసైటి సహకారంతో బ్లడ్ డోనేషన్ క్యాంప్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంక్ ఖాతాదారులు, వ్యాపారులు, సామాజిక అవగాహన ఉన్న వారు, రక్తదానం పట్ల ఆసక్తి ఉన్నవారు బ్లడ్ డోనేషన్ క్యాంప్లో పాల్గోని రక్తం ఇచ్చి క్యాంప్ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్బిఐ బ్యాంక్ అధికారులు ఆశోక్కుమార్, పున్నారావులు పాల్గోన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే విద్యార్థులకు మేలు

**టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు**

**విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన టీడీపీ నేతలు**

**విజయపురిసౌత్ జూన్ 13 (పెన్ పవర్)**

కూటమి ప్రభుత్వం లోనే విద్యార్థులకు మేలు చేకూరుతుందని టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీడీపీ నేతలు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం విద్యా సంవత్సరం ప్రారంభం లోనే తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేయడం హర్షణీయం అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డి.జ్యోతి,పాఠశాల కమిటీ చైర్మన్ రామ్ చంద్ నాయక్, టీడీపీ నేతలు ఆడెపు కోటయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షుడు సీ హెచ్ అప్పలరాజు, కట్టారాజు,ముస్లిం మైనార్టీ నాయకుడు మస్తాన్ వలి,ఉపాధ్యాయులు కోటేశ్వరరావు,లక్ష్మీ,విజయలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చెయ్యండి ప్రాణాలు కాపాడండి...

**జిజిహెచ్ సూపర్డెంట్ ఆశాలత**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్ 13**

ప్రపంచ రక్త దాన దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా వ్యాప్తంగా రక్తదానం అధిక సార్లు చేసిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రజలు రక్త దానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అపోహలను తొలగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ ఆశాలత మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణలను కాపాడండి అని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలని, అవసర సమయంలో రక్తం మనిషి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. కృత్రిమంగా తయారు చేయలేని ఏకైక పదార్థం మానవ రక్తమే అని అన్నారు. యువత రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కోరారు. ఇప్పటివరకు అత్యధికంగా రక్తదానం చేసిన వారిలో ముగ్గురిని శాలువాతో సన్మానించారు. తిరుమణి మురళి (77 సార్లు), కస్తూరి విజయ్ కుమార్ (74 సార్లు), విజయలక్ష్మి దేవి (8 సార్లు) రక్తదానం చేసినందుకు జి జి హెచ్ సూపర్డెంట్ అభినందించారు. పౌష్టికాహారం లోపంతో శాస్త్ర చికిత్సలు, ప్రసూతి సమయంలో మహిళలకు రక్తం అవసరం అవుతుందని అలాంటి సమయంలో దానం చేసిన రక్తం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రక్తదాన కార్యక్రమం నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల్లో అపోహలను తొలగించి రక్త దానం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్య శాఖ ఎయిడ్స్, టీబి అండ్ లెప్రసీ అధికారి అంబటి వెంకటరావు, ప్రొఫెసర్ అండ్ పెథాలజిస్ట్ డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ గీతా వాణి, డాక్టర్ పావని, స్వచ్ఛంద సంస్థ శ్వేత ఆకూరి తదితరులు పాల్గొన్నారు.

# యోగ ధ్యానంతో సామాన్య గౌతముడు జ్ఞానవంతుడయ్యాడు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 13:**

యోగా ధ్యానంతో సామాన్య గౌతముడు జ్ఞానవంతుడయ్యాడని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం ఘంటసాల బౌద్ధ స్థూపం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని భారీ యోగా కార్యక్రమం జరిగింది. జిల్లా డిప్యూటీ కలెక్టర్ పోతురాజు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా అభ్యాసకులు బౌద్ధ స్థూపం చుట్టూ యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసేలా జరుగుతుందన్నారు. రెండు వేల ఏళ్ల క్రితం బౌద్ధాన్ని దేశ విదేశాలకు భారతదేశం వ్యాప్తి చేసిందన్నారు. నేడు భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రపంచ దేశాలన్నీ యోగాను పదకొండు ఏళ్లుగా అంతర్జాతీయ వేడుకగా జరుపుకోవటం దేశానికే గర్వకారణం అన్నారు. బుద్ధుని విగ్రహాలు అన్ని యోగా ముద్రలోనే ఉంటాయన్నారు. తనకు యుక్త వయసులో దేశంలోనే గొప్ప యోగా గురువైన యశ్వంత్ సినా యోగాను పరిచయం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ యోగా నేర్చుకుని మానసికంగా ఏకాగ్రత సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి కే.చంద్రశేఖర రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, మచిలీపట్నం ఆర్.డీ.ఓ కే.స్వాతి, అవనిగడ్డ డీ.ఎస్.పీ తాళ్లూరి విద్యశ్రీ, తహసీల్దార్ విజయప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారావు, సీఐ ఈశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, మండల వైద్యాధికారిణి డాక్టర్ వేమూరి ప్రమోద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, యోగా అభ్యాసకులు వందలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలు చక్కని యోగా ఆసనాలు ప్రదర్శించి అభినందనలు అందుకున్నారు. యోగా గురువులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు.

# పేర్ని నాన్ని పోలీస్ అధికారుల సంఘం సీరియస్

**రేషన్ బియ్యం దుర్వినియోగం కేసు దర్యాప్తు అధికారిపై పేర్ని నాన్ని అనుచిత వ్యాఖ్యలు.**

**పేర్ని నాన్ని వ్యాఖ్యలను ఖండించిన పోలీస్ అధికారుల సంఘం.**

**పేర్ని నాని వ్యాఖ్యలు బెదిరించేలా ఉన్నాయి -ఇటువంటి బెదిరింపు వ్యాఖ్యలు గర్హనీయం**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,13**

మాజీ మంత్రి, వైసీపీ కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాన్ని)పై జిల్లా పోలీస్ అధికారుల సంఘం సీరియస్ అయింది. రెండు రోజుల క్రితం పేర్ని నాని మచిలీపట్నంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో పేర్ని నాన్ని రేషన్ బియ్యం మాయం కేసు విచారణాధికారి అయిన ఆర్ పేట సీఐపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా స్పందించింది. బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన రేషన్ బియ్యం దుర్వినియోగం చేసిన కేసులో పేర్ని నాన్ని సతీమణి జయసుధ ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీన పేర్ని నాని సతీమణిని విచారించారని, అయితే విచారణ సమయంలో సీఐ ఇబ్బందులకు గురి చేశారని పేర్ని నాన్ని సీఐపై ఇష్టం వచ్చినట్లుగా పరుష పదజాలంతో, బెదిరించే ధోరణిలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా;ఖండిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు జి జయపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ ఖాన్ తెలిపారు. ఈ కేసులో సివిల్ సప్లయిస్ అధికారులు ప్రాథమిక విచారణ చేసి, ఆ రిపోర్టును వీసీ - యండీ సివిల్ సప్లయిస్ విజయవాడకు పంపడం జరిగిందన్నారు. వీసీ %ఇ% యండీ ఉత్తర్వుల మేరకు డివిజనల్ మేనేజర్, సివిల్ సప్లయిస్ కృష్ణాజిల్లా వారు ఇచ్చిన రిపోర్ట్ పై బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా సీఐ దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు జరుగుతున్న క్రమంలో పేర్ని నాని సతీమణి అయిన పేర్ని జయసుధ న్యాయస్థానం వద్ద నుండి ముందస్తుగా బెయిల్ పొందారన్నారు. అదేవిధంగా కోర్టు ఉత్తర్వులకు లోబడి జయసుధ ని దర్యాప్తు అధికారి అయిన సీఐ జయసుధకు నోటీస్ ఇచ్చి దర్యాప్తుకి పిలిపించి వారి అడ్వకేట్, ఉమన్ ఎస్ఐ, మధ్యవర్తుల సమక్షంలో కేసుకు సంబంధించిన విషయాలను విచారించి, వారి సందేహాలను నివృత్తి చేసుకొని, ఆమె స్టేట్ మెంట్ ను మధ్యవర్తుల చేత వీడియోగ్రఫీ సమక్షంలో రికార్డ్ చేయడమైందన్నారు. జయసుధ స్టేట్మెంట్ ను న్యాయస్థానం వారికి కూడా సమర్పించారన్నారు. దర్యాప్తుధికారి జయసుధను విచారించే సమయంలో అసభ్యకరంగా మాట్లాడడం గానీ, ఆమెను అగౌరపరిచే విధంగా గానీ ప్రవర్తించలేదన్నారు. కానీ పేర్ని నాని మాత్రం వక్రీకరించి తనకు అనుకూలంగా మరలచుకొని దర్యాప్తు అధికారిని ఏకవచనంతో సంబోధించడమే కాకుండా ఒక వాతకు 10 వాతలు పెడతానని బెదిరించడం సరైనది కాదన్నారు. ఈ విధంగా దర్యాప్తు అధికారిని దర్యాప్తు చేయనివ్వకుండా, చట్టానికి లోబడి పని చేస్తున్న జిల్లా పోలీసు వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న వారి వ్యాఖ్యలను జిల్లా పోలీస్ సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

## ఈ నెల 15 కారంపూడిలో మెగా వైద్య శిబిరం





**పెన్ పవర్ కారంపూడి జూన్ 13**

ఈ నెల 15న అనగా ఆదివారం కారంపూడి పట్టణం లోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో భారీ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య, టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్ అన్నారు. గుంటూరు అర్కా హాస్పిటల్, పిడుగురాళ్ల ఉన్నం హాస్పిటల్ వారి సౌజన్యం లో ఉచితంగా అన్ని ఆరోగ్యం సమస్యలకు పరీక్షలు నిర్వహించి .. ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణబాబు, జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు ఉన్నం. నాగ మల్లికార్జునరావు, పాల్గొననున్నారు. కారంపూడి, దుర్గి మండలాల ప్రజల సౌలభ్యం కోసం.. ఏర్పాటు చేసిన భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు. ఉన్నం లక్ష్మీనారాయణ, గాడిపర్తి పూర్ణయ్య, పంగులూరి. అంజయ్య, గంగవరపు పుష్పలత శివరాం, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కోదాడ ప్రభాకర్ తెలుగు యువత అధ్యక్షుడు మాదల. శ్రీహరి, ఉన్నాం హరిబాబు, బొల్లేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కారంపూడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు కోరుచున్నారు.

## ఉప్పలపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం

**పొదిలి, పెన్ పవర్, జూన్ 13**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో అమృత కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో శుక్రవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది ఈ సందర్భంగా అమృత కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వరి కూటి భరత్ ఆధ్వర్యంలో కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు మొత్తం 121 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 48 మందికి ఆపరేషన్లు చేయాల్సి ఉందని నిర్ధారించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అమృత కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ అంకినీడు ప్రసాద్ మృతికి నివాళులు



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 13**

చల్లపల్లి రాజా కుమారులు, బందరు మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ మృతి తీరనిలోటని చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంకినీడు ప్రసాద్ చిత్రపటానికి సర్పంచ్, వార్డు సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చల్లపల్లి రాజా వంశీయులు ప్రభువులుగా, ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఓ పీవీ.మాధవేంద్రరావు, వార్డు సభ్యులు అంబటి భువనేశ్వరరావు, మీర్ రిజ్వాన్, షేక్ సిలార్, అల్లంశెట్టి రంగనాయకమ్మ, రావులపల్లి విజయ మనోజ్ కుమారి, కంతేటి నళిని, షేక్ జమీల, సానిటరీ ఇన్స్ పెక్టర్ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## పేర్ని నానీ.. నీ పాపం పండింది..

# ఇక వదిలేది లేదు...

**ఐదేళ్ళ ప్రజల్ని పీక్కుతిని**
**నేడు పిచ్చి ప్రేలాపణలా?**
**2023లో బదిలీ అయిన తహశీల్దార్**
**2024లో పట్టాలెలా ఇచ్చారు?**
**పేదలపై ప్రేముంటే 6400**
**టిడ్కో ఇళ్లు ఎందుకు పాడుబెట్టావ్.?**
**సీఆర్‌జెడ్ భూముల్లో**
**పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయి.**
**2006లో బందరు పోర్టుని**
**అమ్మేసేందుకు ప్రయత్నించిన**
**నీచుడు పేర్ని నాన్ని**
**పేర్ని నాని సానుభూతి**
**రాజకీయాలకు కాలం చెల్లింది.**
**తప్పు చేసినోడిని చట్టం వదిలిపెట్టదని**
**హెచ్చరించిన మంత్రి కొల్లు రవీంద్ర.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 13**

అరాచకాలు, అకృత్యాలకు పాల్పడి.. కేసుల భయంతో వణుకుతున్న పేర్ని నానికి మతి భ్రమించినట్లుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని విచిత్ర వైఖరిపై ధ్వజమెత్తారు. అరెస్టు భయంతో పిచ్చిపిచ్చి ప్రేలాపణలకు పోతున్నాడు. అరాచకాలకు పాల్పడి, ప్రజల్ని మభ్యబెట్టి బతికిన ఎంతో మంది కాల గర్భంలో కలిసిపోయారు. ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని.. బుద్ధిమంతుడిలా సభలు పెట్టడం సిగ్గుచేటు. తప్పు చేసి దాన్ని కప్పిపెట్టుకోవడానికి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడు. ఎన్నికల్లో వారసుడిని గెలిపించుకోవాలనే తాపత్రయంతో చేయరాని తప్పులు చేశారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు దొంగ పట్టాలు సృష్టించి తహశీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి రాయిస్తుంటే మేం పట్టుకున్నాం. జేసీకి అడ్డంగా దొరికిపోయారు. మేమంతా వెళ్లడం తో వైసీపీ నాయకులు ఆ పట్టాల కట్టలు పట్టుకుని పారిపోయారు. తప్పు చేయకుంటే పారిపోవాల్సిన అవసరం ఏంటి? స్టేట్ ఫీల్డ్‌లో పట్టాలిస్తే తప్పేంటని ప్రశ్నించడానికి సిగ్గుండాలి. అన్ అబ్జక్షనబుల్ ఎన్ క్రోచ్ మెంట్స్ అంటున్నప్పటికీ.. అవన్నీ అబ్జక్షనబుల్ ఎంక్రోజ్ మెంట్స్ అని అధికారులు చెబుతున్నారు. ఖాళీ స్థలాల్లో ఇళ్లు కట్టుకున్నవారికి పట్టాలివ్వడానికి ఎవరూ వ్యతిరేకం కాదు. కానీ, ఉద్దేశ్యపూర్వకంగా లబ్ది పొందడం కోసం దొంగపట్టాలిస్తే వాటిపై విచారణ చేయిస్తుంటే వణికిపోతున్నాడు. తండ్రీకొడుకులిద్దరూ పారిపోయారు. తహశీల్దార్ సునీల్ జూన్ 2023నే బాపులపాడు మండలానికి బదిలీపై వెళ్తే.. 2024 మార్చిలో పట్టాలు సృష్టించారు. ఏడాది క్రితమే వెళ్లిపోయిన వ్యక్తి ఎన్నికల కోడ్ వచ్చే నాటికి ఇక్కడే ఉన్నాడని బుకాయించేందుకు ప్రతయత్నించడానికి సిగ్గుండాలి. ఇలాంటి అక్రమాలకు పాల్పడినందునే ప్రజలు దారుణంగా ఓడించారు. ఎన్నికల సమయంలో తహశీల్దార్ సునీల్ అనపర్తిలో ఎన్నికల డ్యూటీలో ఉన్నవారిని బందరులో ఉన్నారని చెప్పడం పేర్నినాని అబద్దాలకు పరాకాష్ట. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కి తినడం వాస్తవం కాదా? నీ గోదాములో 8000 బియ్యం బస్తాలు మాయమవ్వడం వాస్తవం కాదా? గోదాము ఎవరి పేరుతో ఉంటే వారిని విచారిస్తారని తెలియదా? నిజంగా భార్యపై అంత ప్రేమ ఉంటే పేదల బియ్యాన్ని దొంగతనంగా అమ్ముకునేవాడివి కాదు. గోదాము నుండి కాకినాడ వరకు వెళ్లిన ప్రతి లారీ వివరాలు రికార్డెడ్ గా ఉన్నాగానీ బుకాయించేందుకు ప్రయత్నిస్తున్నారు. పేపర్లో వార్త రాగానే కోర్టుకు వెళ్లావు. పేపర్లో వార్త రాగానే కోర్టుకు రావడమేంటని అక్కడ గడ్డి పెడితే వెనక్కి వచ్చావు. అయినా సిగ్గురాలేదా? ప్రెస్ మీట్ పెట్టి అడ్డగోలుగా వాగితే హీరో అయిపోతానని భావిస్తున్నావేమో.. రాష్ట్ర ప్రజలందరూ నిన్ను బఫూన్‌లా చూస్తున్నారని తెలుసుకో అని హెచ్చరించారు. ఇలాంటిడోని గెలిపించుకున్నామా అని బందరు ప్రజలు ఈసడించుకుంటున్నారు. రూ.1.70 కోట్లు చెల్లించానని చెబుతున్నావంటే తప్పు చేసినట్లే కదా? ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులా? పేదల సొమ్ము దొబ్బితిన్న వారికి ప్రజాక్షేత్రంలో ఉండే అర్హత ఉందా? ఇప్పటి వరకు చూసీ చూడనట్లు వదిలేశాం. ఇకపై నిన్ను వదిలే ప్రశక్తే లేదని పేర్ని నాని గుర్తుంచుకోవాలి. ఎక్కడో జరిగిన కేసుల గురించి మాట్లాడే పేర్ని నాని.. తాను తప్పు చేయలేదని చెప్పే ధైర్యం ఉందా?. పేదల ఇళ్లపై నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే.. 6400 టిడ్కో ఇళ్లు పేదలకు ఎందుకు పంచలేదు.? శాంక్షన్ లెటర్ ఇచ్చిన వారికి కూడా ఇళ్లు పంచకపోవడం పేర్ని నాని దుర్మార్గానికి నిదర్శనం. కపట నాటకాలు చెప్పడం తప్ప ప్రజల గురించి ఏ కోశాన కూడా ప్రేమ లేదు. ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి కమిషన్లు దండుకున్నారు. కరఅగ్రహారం వద్ద భూసేకరణ పేరుతో డబ్బులు దండుకున్నారు. శ్మశానం భూములు, పోరంబోకు భూములు సహా అన్ని భూముల్లో కూడా ఎకరాకు సగటున రూ.10 లక్షల చొప్పున కమిషన్లు వసూల్ చేసుకున్నారు. మెడికల్ కాలేజీ కోసం భూ కొనుగోలులో రూ.8 కోట్ల అక్రమాలు జరిగాయని కాగ్ నివేదికలో పేర్కొంది. అక్రమాలన్నీ బయటపడతుండడంతో అరెస్టు చేయండి అంటూ సానుభూతి డ్రామాకు తెరలేపారు. గిలకలదిండి భూములపై కోర్టులో కేసులు వేశారంటున్న పేర్ని నానిని ప్రశ్నిస్తున్నా.. పేదలకు భూములు కొనుగోలు చేసి అందించండి. అంతేగానీ సీఆర్జెడ్ పరిధిలో భూములిస్తే వారికి పట్టాలు రావని తెలిసీ ఇవ్వడం మోసం చేయడం కాదా? అవి సీఆర్జెడ్ భూములి కోర్టు పేర్కొనడం, కలెక్టర్ అవి సీఆర్జె భూములని నిర్ధారించడం నిజం కాదా?. బందరు కోట వద్ద గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటికీ పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితి ప్రజలకు రాకూడదని చెప్పడం తప్పా? కమిషన్లు దండుకోవడం కోసం ప్రజలతో ఆటలాడతామంటే చూస్తూ ఊరుకోం. కుమ్మరిగూడెంలో ప్రజలందరినీ మోసం చేసి ఉద్ధరించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. ఐదో వార్డు స్టేట్ ఫీల్డ్‌లో లేని సర్వే నెంబర్లు సృష్టించి పట్టాలిచ్చారు. వాటి గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ఎదురుదాడి చేస్తున్నారు. స్టేట్ ఫీల్డ్‌లో ఎవరికైనా పట్టాలొస్తాయా? బెరకా మందిర్, కొండపల్లి భవనాలపై కక్ష సాధించడమే లక్ష్యంగా కొట్టించేశావ్. లేని సర్వే నెంబర్లతో పట్టాలివ్వడం ప్రజల్ని మోసం చేసినోళ్లకు పట్టాల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదు. బందరు పోర్టును తానే తెచ్చానంటున్న పేర్ని నానిని సూటిగా ప్రశ్నిస్తున్నా.. 2006లో బందరు పోర్టుని అమ్మకానికి పెట్టింది నీవు కాదా? పోర్టును గోగినేని వారికి అమ్మకానికి నాకేం అభ్యంతరం లేదని సంతకాలు పెట్టడం నిజం కాదా? బందరు ప్రజలంతా పోరాడి తిరిగి సాధించుకున్నాం. 2006లో మా ఉద్యమ ఫలితంగానే పోర్టు ఇక్కడ నిలిచింది. పోర్టు తేకుంటే ముక్కు నేలకు రాస్తానని మాట మార్చావు. 2014లో కూటమి అధికారంలోకి వచ్చాక ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ పర్చేజింగ్ ద్వారా ఎకరాకు రూ.25 లక్షల నుండి రూ.40 లక్షలు చెల్లించి భూములు సేకరించాం. ముడా ఆధ్వర్యంలో పనులు చేస్తుంటే.. భూములివ్వొద్దని జగన్ రెడ్డితో ధర్నాలు చేయించారు.గత ఐదేళ్లు తట్ట మట్టి కూడా బందరు పోర్టులో తీయకుండా నాశనం చేస్తే.. కూటమ అధికారంలోకి రాగానే మళ్లీ పనులు మొదలు పెట్టాం. ఎంపీ బాలశౌరి ఆధ్వర్యంలో కేంద్రం నుండి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణం తీసుకొచ్చి పనులు ప్రారంభించి పూర్తి చేస్తున్నాం. గత ఏడాది కాలంగా పనుల్ని పరుగులు పెట్టించాం. 2026 జూన్ నాటికి పనులు పూర్తి చేస్తామని మాటిచ్చాం. పూర్తి చేసి చూపిస్తాం. బందరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కడుపుబ్బ.. విమర్శలకు తెరలేపారు. అధికారుల్ని బెదిరించేలా పేర్ని నాని మాట్లాడడం హేయం. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులపై నిందలేయడం ద్వారా ఏం చెప్పాలనుకుంటున్నారు? పేర్ని నాని అరాచకాలను చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అసత్య ఆరోపణలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం. బియ్యం అక్రమాలను విచారించమని కోర్టు ఆదేశిస్తే.. విచారణకు పిలిచిన పోలీసు అధికారులను తప్పుబడతారా? చట్ట ప్రకారం నడచుకుంటున్నాం కాబట్టే ఇంత అరాచకాలకు పాల్పడి కూడా మీరు రోడ్లపై ప్రశాంతంగా తిరుగుతున్నారు. మీలా మేము చట్టాన్ని అతిక్రమిస్తే మీ పరిస్థితి ఊహించుకోవడం కూడా కష్టమేనని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో కూడా కక్కుర్తి పడిన పేర్ని నానికి మాట్లాడే అర్హత లేదు. గత ఐదేళ్లు బందరు అభివృద్ధిని పట్టించుకోవడం మానేస్తే.. కూటమి అధికారంలోకి రాగానే గ్రామాల్లో సిమెంటు రోడ్లు నిర్మించాం. మున్సిపాలిటీకి నిధులు తీసుకొచ్చాం. బందరుని దశాబ్దాలుగా వేధిస్తున్న చెత్త సమస్యకు శాశ్వ పరిష్కారం చూపించాం. మురుగు నీటి నుండి బందరును కాపాడుతున్నాం. ఇన్ని రకాలైన అభివృద్ధి పనులు చేస్తుంటే.. చూసి ఓర్వలేకపోవడానికి సిగ్గుపడాలి. మున్సిపాలిటీకి రూ.40 కోట్లు ఇచ్చేందుకు ఆంధ్రాబ్యాంకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. తీర్మానం చేయనీయకుండా అడ్డుకుంటున్నది, బడ్జెట్ ఆమోదానికి కూడా అడ్డంకులు సృష్టిస్తున్నది వైసీపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. మీ పాపాలన్నీ శాపాలు కాబోతున్నాయి హెచ్చరించారు. రాబోయే కాలంలో మున్సిపాలిటీని వైసీపీ నుండి విముక్తి చేస్తామని సవాల్ చేశారు. ఐదేళ్లు ఇసుకను పందికొక్కుల్లా దోచుకున్న మీరు.. పారదర్శకంగా రీచులు కేటాయిస్తే ఇసుకలో ఏదో జరిగిపోతోందని చెప్పడానికి సిగ్గుండాలి. గతంలో ఇసుక ఎంతుంది? ఇప్పుడు ఎంతుందో పేర్ని నాని సమాధానం చెప్పాలి. ముడా భూముల్లో ఎక్కడ ఎవరు ఎంత తవ్వారో సాంకేతిక ఆధారాలు తెప్పిస్తా. చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. బందరులో డ్రైనేజీలపై ఆక్రమణలు తొలగిస్తుంటే.. ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. మురుగు కాల్వల్లో కనీస చెత్త కూడా తొలగించని నీవు అక్కడేదో జరిగిపోయిందనడానికి సిగ్గుపడాలి. బందరుని ఏ విధంగా అభివృద్ధి చేయాలా అని మేము తాపత్రయపడుతుంటే.. బురద వేయాలనుకోవడం పేర్ని నాని బుద్ధికి వదిలేస్తున్నాం. డిగ్రీలు చదువుకున్న యువతకు ఉద్యోగాల్లేక కూలి పనులు చేసుకునేలా మీరు తయారు చేస్తే.. వారికి లక్షల వేతనాల ఉద్యోగాలొచ్చేలా మేము ప్రణాళికలు రచిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మంగినపూడి బీచ్‌లో మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. అక్కడేముందని వెకిలి చేష్టలు చేయడం వారి నీచ బుద్ధికి నిదర్శనం. పర్యాటకంగా, క్రీడా పరంగా ఆ ప్రాంతానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాం. గతంలో కోట్ల వ్యయంతో పనులు చేస్తే.. మీరు గాలికి వదిలేశారు. మేము బందరుకి పూర్వ వైభవం కల్పించేలా ఏర్పాట్లు చేస్తుంటే.. ఎందుకంత కడుపు మంట? బందరులో జరిగిన మంచి కార్యక్రమాన్ని మెచ్చుకోలేని కుటిల మనస్తత్వానికి పేర్ని నాని వ్యాఖ్యలు నిదర్శనం. ఎవరు ఏమన్నా గానీ, బందరు పోర్టుని పూర్తి చేస్తాం. మచిలీపట్నం టూరిజం కేంద్రంగా మంగినపూడి బీచ్‌ను తీర్చిదిద్దుతాం. 7000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుస్తాం. ఎంఎస్ఎంఈ పథకం ద్వారా యువతకు శిక్షణ అందించేలా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. ప్రతి మూడు నెలలకు ఒక సారి జాబ్ మేళా నిర్వహిస్తాం. ఎంఎస్ఎంఈలకు ముందుకు వచ్చే యువతకు ప్రోత్సహిస్తాం. సుందర నగరంగా మచిలీపట్నాన్ని తీర్చిదిద్దుతాం. చేసిన పాపాలు వెంటాడుతుండడంతోనే పేర్ని నాని నిద్రల్లేని రాత్రులు గడుపుతున్నాడు. దొంగపట్టాలు, బియ్యం దొంగతనం వంటి పాపాలు పేర్ని నానిని వదలవు. బినామీల పేర్లతో, అత్తమామల పేరుతో, అనుయాయుల పేరుతో భూములు బదలాయించుకున్నావు. ఎక్కడ ఎంత దోచుకున్నావో ప్రతి లెక్కా బయటకు రాబోతోంది. బందరు ప్రతిష్టను ప్రపంచ పటంపై చూపించడమే నా ముందున్న తక్షణ కర్తవ్యం. బందరు పోర్టు పూర్తి చేయడం, ఇన్లాండ్ వాటర్ వేస్ ద్వారా అమరావతికి అనుసంధానించడం, మెడికల్ కాలేజీ సహా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మా కష్టమే. ఞ అధికారంలో ఉన్నంత కాలం దోచుకోవడం తప్ప పేర్ని నాని నియోజకవర్గానికి గానీ, జిల్లాకు గానీ చేసిందేమీ లేదు. ఇంత వయసొచ్చినా ఇంకా నిందారోపణలు చేసి తప్పించుకుంటామంటే కాలం వదిలి పెట్టదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## రక్తదానం చెయ్యండి ప్రాణాలు కాపాడండి...

### జిజిహెచ్ సూపర్డెంట్ ఆశాలత.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,13**

ప్రపంచ రక్త దాన దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా వ్యాప్తంగా రక్తదానం అధిక సార్లు చేసిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రజలు రక్త దానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అపోహలను తొలగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణలను కాపాడండి అని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలని, అవసర సమయంలో రక్తం మనిషి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. కృత్రిమంగా తయారు చేయలేని ఏకైక పదార్థం మానవ రక్తమే అని అన్నారు. యువత రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కోరారు. ఇప్పటివరకు అత్యధికంగా రక్తదానం చేసిన వారిలో ముగ్గురిని శాలువాతో సన్మానించారు. తిరుమణి మురళి (77 సార్లు), విజయ్ కుమార్ (74 సార్లు), విజయలక్ష్మి దేవి (8 సార్లు) రక్తదానం చేసినందుకు జి జి హెచ్ సూపర్డెంట్ అభినందించారు. పౌష్టికాహారం లోపంతో శాస్త్ర చికిత్సలు, ప్రసూతి సమయంలో మహిళలకు రక్తం అవసరం అవుతుందని అలాంటి సమయంలో దానం చేసిన రక్తం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రక్తదాన కార్యక్రమం నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల్లో అపోహలను తొలగించి రక్త దానం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్య శాఖ ఎయిడ్స్, టీబి అండ్ లెప్రసీ అధికారి అంబటి వెంకటరావు, ప్రొఫెసర్ అండ్ పెథాలజిస్ట్ డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ గీతా వాణి, డాక్టర్ పావని, స్వచ్ఛంద సంస్థ శ్వేత ఆకూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ ద్వేయం

### విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు

**విజయపురిసౌత్ జూన్ 13 (పెన్ పవర్)**



ప్రభుత్వ పాటశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ద్వేయమని విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాటశాలలో విద్యార్థుల మధ్యాన భోజన పథకానికి ప్రభుత్వం అందజేసిన సన్న బియాన్ని ఆయన పరిశీలించారు. బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు. విద్యార్థులకు అందించే పథకాల్లో గత వైసిపి ప్రభుత్వం లా ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా నాణ్యమైన సన్నబియ్యం, పుస్తకాలు,బ్యాగులు కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డి.జ్యోతి,పాఠశాల కమిటీ చైర్మన్ రామ్ చంద్ నాయక్,టీడీపీ నేతలు ఆడెపు కోటయ్య,సీ హెచ్ అప్పలరాజు,కట్టారాజు,మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి చెంచుల జీవనస్థితిగతుల పై అధ్యయనం

## - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 13**

ప్రకాశం జిల్లాలో చెంచు హాబిటేషన్స్ లో ఈనెల 15 నుండి 30 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి ఆ చెంచు హాబిటేషన్స్ లో నివసిస్తున్న చెంచుల జీవనస్థితిగతులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వర్చువల్ గా ఐటిడిఏ పిఓ, విద్య, వైద్య, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ, ఆర్ డబ్ల్యు ఎస్, జిల్లా ఐటిడబ్ల్యుఓ తదితర శాఖల అధికారులతో సమావేశమై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా పరిధిలోని చెంచు హాబిటేషన్స్ లో ఈ నెల 15వ తేదీ నుండి 30 వతేదీ వరకు ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి చెంచుల జీవన పరిస్థితులను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో నివేదిక తయారు చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ నెల 15వ తేదీ నుండి 30 తేదీ వరకు రోజుకొక హాబిటేషన్ లో సంబంధిత శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాల అమలు తీరును, వారి అవసరాలను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో శాఖా పరంగా హాబిటేషన్ వారీగా నివేదికలు తయారు చేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్, శ్రీశైలం చెంచు ప్రాజెక్ట్ పి ఓ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఐ టి డి ఏ అధికారి వరలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ బాల శంకర రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయతీ రాజ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### తల్లికి వందనం డబ్బు తల్లులా ఖాతాల్లో జమ
### చెప్పిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి
### సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం
### ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 13**

నాడు ఎన్నికల మ్యానిపేస్టోలో ఇచ్చిన మాటప్రకారం తల్లికి వందనం పథకం నుమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికె దక్కిందని, సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి పేర్కొన్నారు. నాడు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటారో అంతమందికి తల్లికి వందనం అన్నాము, చెప్పిన ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లుల బ్యాంక్ ఖాతాలో జమచేయటం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం లో చెప్పిన మాటకు భిన్నంగా వ్యవహరించారని అందులో రెండు విడతలుగా జమ కాలేదన్నారు. నేడు పిల్లలు కలిగిన తల్లుల ఖాతాలో తల్లి కి వందనం నగదు జమ అవుతూఉంటే తల్లుల కళ్ళలో మెరిసె మెరుపు, తన బిడ్డ చదువుకు భవిష్యత్తు కు తొలి అడుగుగా భావిస్తోందని పేర్కొన్నారు .కష్టాలు తీరాయని పిల్లల్ని చక్కగా చదివించుకోగలం అన్న ధీమా తృప్తి తల్లుల మోములో చిరునవ్వులు చిందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వాని ఆశీర్వదిస్తున్నారని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యా రంగం లో పెనుమార్పులు చేసి ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే దీపం టూ పథకం అమలుచేసిందని సంవత్సరానికి మూడు సిలెండర్లు ఇవ్వడం వల్ల ఇంట్లో చీకట్లు పోయాయని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా ప్రకటించారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం అప్పుల ఊబిలో దించిఖాళీ ఖాజానాను ఇచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట, హామీ నిలబెట్టుకునే ప్రభుత్వ మే కూటమి ప్రభుత్వం అన్నారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి అభివృద్ధి ని కూడా పరుగులు పెట్టిస్తున్నారన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో, సంక్షేమం అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# అధ్వానంగా మారిన ఆర్టిసి బస్సు షెల్టర్

### పట్టించుకోని ఆర్టీసీ అధికారులు -అసౌకర్యానికి గురవుతూ, ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.









**కొమరోలు పెన్ పవర్ జూన్ 13**

కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రయాణికుల సౌకర్యార్థం గతంలో నిర్మించిన ఆర్టీసీ బస్ షెల్టర్ అద్వాన స్థితికి చేరడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతూ, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఖాళీ స్థలంలో గతంలో ఆర్టీసీ బస్ షెల్టర్ ను నిర్మించారు. అందులో ప్రయాణికులు కూర్చునేందుకు నాపరాలతో బెంచీలు ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్ ఎదురుగా తాగునీటి సౌకర్యం కోసం చేతి పంపును కూడా ఏర్పాటు చేశారు . తాత్కాలికంగా విద్యుత్ సౌకర్యం కూడా అప్పట్లో కల్పించారు. ప్రారంభంలో బస్సు షెల్టర్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. దీనితో ప్రయాణికులు ఎండ, చలి ,వర్షం నుంచి కాపాడుకునేందుకు బస్ షెల్టర్ ను ఉపయోగించుకునేవారు .అయితే కాలక్రమేనా బస్సు షెల్టర్ అద్వాన స్థితికి చేరింది. బస్సు షెల్టర్ లోపల పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో లోపల చెత్తాచెదారం పేరుకుపోయి అసహ్యంగా మారింది .అంతేకాక యాచకులు రాత్రి వేళల్లో బస్ షెల్టర్ లో పడుకోవడం, నేలను , బెంచీలను అసహ్యంగా చేయడంతో ప్రయాణికులు లోపలికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బస్ షెల్టర్ లోపల విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకటిలో లోపల కూర్చున్నందుకు ప్రయాణికులు ఇష్టపడడం లేదు. ఇక బస్సు షెల్టర్ బయట ఉన్న చేతి పంపు కూడా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది . అంతేగాక బస్సు షెల్టర్ వెలుపల ఉన్న మురికి కాలుపై వేసిన బండలు కూడా పగిలిపోవడంతో మురికి కాలువ నుంచి వస్తున్న దుర్వాసనను ప్రయాణికులు భరించలేక బస్ షెల్టర్ వైపు చూడాలంటేనే అసహ్యించుకుంటున్నారు. దీనితో ప్రయాణికులు సమీపంలోని ఇళ్ళ పంచలలో, చెట్ల కింద ,,టీ కొట్టు ఎదురుగా ఉన్న బెంచిలపై కూర్చుని బస్సుల కొరకు వేచి చూడవలసి వస్తున్నది. కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ అధ్వాన్నంగా మారి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు బస్సు సెంటర్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. బస్ షెల్టర్ అద్వానంగా మారడంతో తాము తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నప్పటికీ తమకు సౌకర్యాలు కల్పించేందుకు అటు ఆర్టీసీ అధికారులు ఇటు కొమరోలు మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

# మూలకు చేరిన కియోస్క్ యంత్రాలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 13**

రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) ఏర్పాటు చేసింది. రైతులకు ఎరువులు, విత్తనాలు, వివరాల సేకరణ కోసం కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేసినా అవి మూలకు చేరాయి. సాగు విస్తీర్ణం, ఆయా ప్రాంతాల్లో ఈ కేంద్రాలు అవసరం ఉన్నాయా లేదా అని సర్వే చేయకుండానే ప్రతి సచివాలయానికి ఒక ఆరేబీకేను, సొంత భావనాన్ని సైతం నిర్మించారు. వాటిని అందుబాటులోకి తీసుకువచ్చే వరకు తాత్కాలికంగా అద్దె భవనాల్లో, కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల్లో నిర్వహించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు పెద్ద ప్రయోజనం లేకున్నా ప్రజాధనం దుబారా చేస్తూ ఫర్నీచర్, కియోస్క్ యంత్రాలను పంపిణీ చేసింది. మండలం లో ఎక్కువ శాతం అన్ని కేంద్రా ల్లోనూ యంత్రాలు నిరుపయోగంగా దర్శన మిస్తున్నాయి. కొన్ని కేంద్రాల్లో వాటిని ప్రారంభించకుండానే మూలన పడేశారు. అదికారులు, సిబ్బందితో సంబంధంలేకుండా రైతులే ఆర్బికే లకు వచ్చి స్వయంగా తమకు అవసరమైన ఏరువులు, పురుగు మందులు, విత్తనాలు అవసరమైన పరిమాణంలో కియోస్క్ యంత్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చు. నేరుగా రైతు ఇంటికే వాటిని సరఫరా చేస్తారు. మార్కెట్లో పంటల ధరలు, వాతావరణ మార్పులు తదితర వివరాలు ఆర్బీకే పరిదిలో ఉన్న రైతులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కియోస్క్ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించలేకపోవడం తో రైతులు తమకు అవసరమైన ఎరువులు, విత్త నాలు ఎలా నమోదు చేయాలో తెలియక పట్టించుకో లేదు. కొంత మంది నమోదు చేసుకున్నా ఇంటికి ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేసింది లేదనీ రైతులు తెలుపుతున్నారు. ఆర్బి కేలకు కియోస్క్ యంత్రాలు సరఫరా చేసినా నేటికీ చాలా కేంద్రాల్లో ప్రారంభించలేదు. ఒక్కో యంత్రానికి సుమారు రూ.67 వేలు ఖర్చు చేశారు. ప్రస్తుతం ల్యాప్ టాప్, మొబైల్ కి లేటెస్ట్ అప్ డేట్స్ తో యాప్ లో వచ్చాయని, దాంతో యంత్రాన్ని వాడడం లేదని అర్ బి కే సిబ్బంది చెబుతున్నారు. వీటికి బదులు కంప్యూటర్లు పంపిణీ చేసినా ఉప యోగ పడేవని రైతులు సిబ్బంది ఆరోపిస్తున్నారు.

## తల్లికి వందనం జాబితాను సచివాలయం నోటీసు బోర్డుపై ప్రచురణ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన అర్హుల జాబితా మరియు అనర్హుల జాబితాను చంద్రశేఖరపురం గ్రామ సచివాలయం 1, గ్రామ సచివాలయం 2 పరిధిలోని సచివాలయం కార్యాలయం దగ్గర నోటీసు బోర్డు నందు ప్రచురించినట్లు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం 1లో తల్లికి వందనం అనర్హుల జాబితాలో 61 మంది అలాగే గ్రామ సచివాలయం 2లో అనర్హుల జాబితాలో 62 మంది ఉన్నట్లు తెలిపారు. సచివాలయాల పరిధిలోని గ్రామ ప్రజలు జాబితాను పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల కార్యాలయం నందు సంక్షేమ సహాయకులు ను సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి పాటల పోటీలకు ఎంపికైన వర్ల గోవిందమ్మ



**కందుకూరు పెన్ పవర్,జూన్ 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో విశాఖపట్నం నగరంలో జూన్ 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న భారతప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా స్థాయిలో జూన్ 13న (శుక్రవారం) నెల్లూరు నగరంలో జరిగిన పాటల (సంగీతం) పోటీలలో కందుకూరు మండలం , పందలపాడు గ్రామ సచివాలయం నుంచి పాల్గొన్న వర్ల గోవిందమ్మ నెల్లూరు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకొని , త్వరలో విజయవాడ నగరంలో రాష్ట్ర స్థాయిలో జరుగనున్న పాటల పోటీలకు ఎంపికైన సందర్భంగా పందలపాడు గ్రామ సచివాలయం సిబ్బంది , బంధువులు , స్నేహితులు గ్రామ ప్రజలు గోవిందమ్మ ను అభినందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## విలువలతో కూడిన విద్యను అందించడమే

# విపిఆర్ విద్యా లక్ష్యం

### విపిఆర్ విద్య పాఠశాలలో విద్యార్థులకు కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు ,పెన్ పవర్ - ప్రతినిధి జూన్ 13**

విలువలతో కూడిన విద్యను అందించడమే విపిఆర్ విద్య పాఠశాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కనుపర్తిపాడు లోని విపిఆర్ విద్య పాఠశాలలో శుక్రవారం స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే, ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నిరుపేద పిల్లలకు అందించేందుకు 2016లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ విద్య పాఠశాలను ప్రారంభించారన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పేద పిల్లలకు మంచి విద్యను అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు కారణమైన ప్రిన్సిపాల్ ను, అదేవిధంగా అధ్యాపక బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పేద పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే విపిఆర్ విద్య పాఠశాల ప్రధాన లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు వీపీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ ఏడాది 587 మార్కుల సాధించిన గాయత్రి అనే విద్యార్థిని ఉన్నత చదువులకు విపిఆర్ ఫౌండేషన్ సహాయం చేస్తుందన్నారు. విద్య విలువ తెలిసిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, ఆయన సేవా తత్పరతకు విపిఆర్ విద్య ఒక కొలమానమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్, ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాఠశాల విద్య అభివృద్ధి చెందుతుందని, ఇటీవల షైనింగ్ స్టార్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులను సన్మానించడం గొప్ప విషయం అన్నారు. ఇటీవల షైనింగ్ స్టార్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. విపిఆర్ లాంటి వ్యక్తిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. మీ ద్వారా మరో 10 మంది విద్యార్థులకు మేలు జరిగేలా కృషి చేయాలని ఆమె కోరారు. పిల్లల విద్యాభివృద్ధిపై ఆయా తల్లిదండ్రులు తప్పకుండా దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. క్రమశిక్షణ నేర్పించాల్సిన బాధ్యత అటు పాఠశాలతో పాటు ఇటు తల్లిదండ్రులపై కూడా ఉంటుందని చెప్పారు. రోజులో ఒక గంట సమయం విద్యార్థులతో గడిపితే అనేక విషయాలు తెలుస్తాయని అన్నారు. విపిఆర్ విద్య పాఠశాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థి అంటే సమాజంలో ఒక గౌరవం ఏర్పడాలన్నారు. ఇక్కడ క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ లేని విద్యార్థులను ఇంటికి పంపే విషయంలో ఎలాంటి సంకోచం ఉండదన్నారు. కాబట్టి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజాన్ని తీర్చిదిద్దేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో

# ఫీజుల దోపిడీని నిలువరించాలి

### ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి




**కావలి పెన్ పవర్ - జూన్ 13**

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు దోపిడీని నిలువరించి ,తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రైవేట్ విద్యా సంస్థలు జరుగుతున్న దోపిడీ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్ ఫీజు కాకుండానే బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పండగలకు ,స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్లకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నిర్ణయానికి స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక విద్యాశాఖ అధికారులతో గవర్నింగ్ బాడీ నియమించి ఫీజులను నిర్ణయించాలని ఆ ఫీజులను స్కూలు నోటీసు బోర్డులో డిస్ ప్లే చేయాలని ఉన్నప్పటికీ అది ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. కనీసం స్కూల్ రీఓపెనింగ్ అప్పుడు విద్యాశాఖ అధికారులు కనీసం ప్రైవేటు విద్యా సంస్థలని పర్యవేక్షించడం కానీ, ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారని కానీ, బుక్స్ యూనిఫామ్ పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారు అని కానీ పరిశీలించిన దాఖలాలు లేవని మండిపడ్డారు. బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేయకూడదని చట్టం ఉన్న ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు టెక్నో, ఈ టెక్నో, ఐఐటి, ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ, ఒలింపియాడ్, తదితర పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు దండుకుంటున్నారని తెలిపారు. స్కూల్ పేరు ముందు ఎటువంటి పేర్లు యాడ్ చేయకూడదని చట్టం ఉన్నా కూడా ప్రైవేట్ విద్యా సంస్థలు వాటినే ధిక్కరించి రకరకాల పేర్లతోటి తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి వారిపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని అన్నారు.విలేకరులకు, సామాజిక కార్యకర్తలకు, సామాజిక సేవా కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు, ఫీజు రాయితీ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అవి కూడా ఎక్కడా అమలు అవుతున్న పరిస్థితి లేదన్నార.ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎక్కడ విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదని అన్నారు. 25% ఉచిత సీట్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యా సంస్థలు గా నడుస్తున్న స్కూల్స్ ప్రభుత్వ జీవోలను చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థల ముడుపులకు తలొగ్గి నటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులతో దోపిడిని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఆమంచి సుబ్బు, కే మహేంద్ర లు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ను ఇళ్లకి బిగించే ఆలోచన

# ప్రభుత్వం మానుకోవాలి

### పసుపులేటి పెంచలయ్య



**కావలి పెన్ పవర్ - జూన్ 13**

రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించే విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినగర్, కసాయి వీధి, ఆర్టీసీ బస్టాండు ప్రాంతాలలో స్టిక్కర్లను అంటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ గతంలో పరిపాలించిన ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి జనంపై భారాలు మోపిందని అప్పుడు తెలుగుదేశం పార్టీ కరెంటు చార్జీలు పెంపు స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించిందని మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలలకే సుమారు 16 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపిందని పెరిగిన కరెంటు చార్జీలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ప్రజలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఇప్పుడు 200 యూనిట్లు పైన కరెంటు కాలిన గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించి ఇంకా కరెంటు చార్జీలను అధికంగా గుంజాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని స్మార్ట్ మీటరు రేటు కూడా వేల రూపాయల్లో ఉంటుందని మీటరు రేటు కూడా ప్రతి నెల కరెంటు బిల్లుతో కలిపి ప్రజల నుండి వసూలు చేస్తారని కొన్ని రోజులు గడిచిన తర్వాత ప్రీపెయిడ్ కార్డు ద్వారా కరెంటు బిల్లును ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని ఇలా ప్రజల్ని ఇబ్బందులు పెట్టడం ప్రజలపై భారాలు మోపడం ఈ కూటమి ప్రభుత్వం మానుకోవాలని ప్రజలపై భారాలు మోపి అదాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే పని చేస్తున్నారని ఇప్పటికైనా ముఖ్యమంత్రి ట్రుఅప్ చార్జీల పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఇళ్ళకు బిగించే విధానాన్ని మానుకోవాలని సూపర్ సిక్స్ హామీలను అన్నిటిని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెరిగిన కరెంట్ చార్జీల ధరల పై ప్రజలు పోరాటాలను కొనసాగించాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్ సీనియర్ నాయకులు పి. తిరుపాలు నాయకులు వి. బాబురావు, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పొందాలంటే

# ఈ కే వై సీ తప్పనిసరి

**ఈ పథకానికి అర్హులు కాని వారు**

**రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ,ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించు వారు, వ్యవసాయ భూములు లేని వారు, సంస్థా గత భూములు ఉన్నవారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి అర్హులు కారు.**

**మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత.**



**కావలి రూరల్ - పెన్ పవర్ జూన్ 13**

అన్నదాత సుఖీభవ 25- 26 కు గాను కావలి మండలం నుంచి 9000 రికార్డులు అన్నదాత సుఖీభవ మార్గదర్శకాలను అనుసరించి అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ప్రతి సర్వే నెంబరు వెరిఫై చేసి సబ్మిట్ చేయడం జరిగింది. ఆర్ టి జి ఎస్ వ్యాలిడేషన్ తర్వాత వారి యొక్క ఆధార్ నంబర్లు అనుసరించి అర్హత గల 5523 రైతుల రికార్డ్స్ మాత్రమే ఈకేవైసీకి రావడం జరిగింది. ప్రతి రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ దగ్గర అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఈ కేవైసీ చేసిన రైతులు మాత్రమే అన్నదాత సుఖీభవ బెనిఫిట్ కు అరులని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి రైతు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలోని ఇన్చార్జీల ను కలిసి ఈకేవైసీ నమోదు చేసుకోవలసినదిగా కావలి మండల వ్యవసాయ అధికారి ఎ.లలిత తెలియజేశారు. అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం ఒక రైతు కుటుంబానికి ఒకరికి మాత్రమే సంవత్సరానికి 20,000 రూపాయలు మూడు దఫాలుగా పీఎం కిసాన్ తో కలిపి వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ పంటల సాగు ఖర్చుల కోసం మాత్రమే జమ చేయడం జరుగుతుంది. ప్రతి రైతు వారి ఆధార్ నెంబరు తో వారి భూమి, బ్యాంక్ ఎన్ పి సి ఐ లింక్ జరిగి ఉండి మరియు ఈ కేవైసీ చేసిన రైతు కుటుంబాలకు మాత్రమే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ బెనిఫిట్ అందజేయబడుతుంది. అదేవిధంగా రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించువారు, వ్యవసాయ భూములు లేని వారు, సంస్థాగత భూములు ఉన్నవారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి అరులు కారు. ఇవి కాక అరత ఉండి ఇంకా మా పేర్లు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రాలేదు అన్న గ్రీవెన్స్ ఉన్న అరత గల రైతులు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ బెనిఫిట్ పొందడానికి త్వరలో అవకాశం ఇస్తారు,కాబట్టి వారి వారి వివరాలు రైతు సేవా కేంద్ర ఇన్చార్జి దగ్గర ఇచ్చి పెట్టాలని, అదేవిధంగా రిజెక్ట్ అయిన రైతుల వివరాలు ఎందుకు రిజెక్ట్ అయ్యారు కారణాలు తో సహా త్వరలో ఇస్తారని , కావున రైతు సోదరులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ వివరాలు రైతు సేవ కేంద్రం ఇన్చార్జిల దగ్గర ఇచ్చినట్లయితే అర్హత గల రైతుల వివరాలు, ప్రభుత్వం వారు అవకాశం కల్పించినప్పుడు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో పొందుపరుస్తారని కావలి మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత తెలియజేశారు.

## పునీతి అంతోని వారి సప్రమ్



**బిట్రగుంట పెన్ పవర్ జూన్ 13**

బోగోలు మండలం అరవ పాలెం ఉన్న పునీతి అంతోని వారి ఉత్సవాలను ఘనంగా జూన్ 1 నుంచి జూన్ 13 వరకు నిర్వహించారు పునీతి అంతోని వారిని విశ్వనాథరావుపేట పంచాయతీలో బోగోలు పంచాయతీలో బాణాసంచారం తో ఊరేగించారు 14వ తేదీ మధ్యాహ్నం పునీతి అంతోని వారి ఉత్సవాన్ని పురస్కరించుకొని అరవపాలెంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో అంతోని వారి భక్తులు పాల్గొన్నారు.

# పీహెచ్చీ పరిసరాల వరకే ర్యాలీ, నినాదాలు ... ఇది ఎక్కడ విడ్డూరం



**సీతారామపురం -పెన్ పవర్ -జూన్ 13**

ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే మలేరియా మహోత్సవాలలో భాగంగా మలేరియా అంతానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పీహెచ్చీ సిబ్బంది శుక్రవారం ర్యాలీ నినాదాలు నిర్వహించారు. అయితే ప్రజలకు మలేరియా పట్ల అవగాహన కల్పించే ర్యాలీ నినాదాలు వంటివి కేవలం పీహెచ్చీ పరిసర ప్రాంతంలో మాత్రమే నిర్వహించడం విడ్డూరంగా ఉంది. వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను సిబ్బంది పిహెచ్సి నుండి ర్యాలీగా నినాదాలు చేస్తూ బస్టాండ్ కూడలి వరకు వచ్చి మానవహారం నిర్వహించి బ్యానర్ లను ప్రదర్శిస్తూ కనీస అవగాహన కల్పించేవారని ప్రస్తుతం అటువంటి పరిస్థితి కనిపించకపోగా తూతూ మంత్రంగా ప్రభుత్వ ఆదేశాలను పిహెచ్సి పరిసరాల వరకే పరిమితం చేస్తూ ర్యాలీ నినాదాలు చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్లుగా సోషల్ మీడియా మాధ్యమాలలో పోస్టులు పెట్టుకోవడంతోనే సరిపోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన సిబ్బంది నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకోవడం ఏమిటని స్థానికులు వాపోతున్నారు. దేశం మొత్తం కరోనా గురించి కంగారు పడుతుంటే ఒక్క సీతారాంపురం పిహెచ్సిలో దాని గురించి ఎక్కడ ప్రచారం లేదు అవగాహన సదస్సు లేదు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేత



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 13 :**

చిలకలూరిపేట : స్నేహం, సేవా అనే దృక్పథంతో ఇన్నర్‌వీల్ క్లబ్ పని చేస్తుందని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలీ కాలనీలో నివాసం ఉండే కోటమ్మబాయి అనే దివ్యాంగురాలికి శుక్రవారం ట్రైసైకిల్ అందజేశారు. స్థానిక స్వాతి జ్యువలర్స్ అధినేత కొత్తూరి సూర్య నారాయణ అందించిన ఆర్థిక సహాకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు గట్టు సరోజిని తెలిపారు. గతం నుంచి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవకు ప్రతిరూపంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి దోహదపడతాయని వెల్లడించారు. క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలువురు దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ తియ్యగూర రమాదేవి, డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

**వరుసగా రెండో ఏడాది పుస్తకాల ఖర్చులు చెల్లించిన ఎస్ ఐ సందీప్**



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 13**


ఖాకీలు అంటే లాఠీలు చేతబట్టి తమ కఠిన్యాన్ని చూపుతారనేది నేటి సమాజంలో ఉన్న అపోహ. అదంతా తమ విధి నిర్వహణలో భాగమేనని, వ్యక్తిగతంగా తమకు కూడా తోటి వారిని ఆదుకునే హృదయం ఉంటుంది అని కొందరు పోలీసులు తమ సేవభావాన్ని చూపుతుంటారు. అటువంటి వారిలో కంకిపాడు ఎస్ ఐ గా చేస్తున్న సందీప్ ఒకరు. చల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థినికి వరుసగా రెండవ ఏట తన చదువుకు అయ్యే పుస్తకాల ఖర్చును అందించారు. రాయవరపు గాయత్రి అనే విద్యార్థిని చిన్నతనంలోనే తన తండ్రిని కోల్పోగా, తన తల్లి రోజువారీ కూలీగా పనిచేస్తూ తన బిడ్డను పోషిస్తుంది. తన బిడ్డ గాయత్రి ని చదివించే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం కొందరి మిత్రుల ద్వారా తెలుసుకున్న ఎస్ ఐ సందీప్ గాయత్రి చదువు అయ్యే పుస్తకాల ఖర్చును తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తూ అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నారు.

## నేడు కొండవీడుకోటలో యోగా కార్యక్రమం

**పునఃనిర్వహణకు అధికారులు ఏర్పాట్లు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 13**

కొండవీడు : అకాల వర్షం కారణంగా రద్దయిన కొండవీడు కోటలో యోగా కార్యక్రమం తిరిగి శుక్రవారం ఉదయం నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21)ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'యోగాంధ్ర – 2025' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ యోగా శిబిరాన్ని ముందుగా జూన్ 11న నిర్వహించాల్సి ఉండగా, అకాల వర్షం వల్ల తాత్కాలికంగా రద్దు చేశారు. వర్షం తగ్గిన నేపథ్యంలో, పునః నిర్వహణకు అనుకూల పరిస్థితులు నెలకొన్నాయని జిల్లా యంత్రాంగం ప్రకటించింది. పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు ఆధ్వర్యంలో టూరిజం, అటవీశాఖల సమన్వయంతో జరిగే ఈ కార్యక్రమాన్ని చెక్‌పోస్టు వద్ద ఉదయం 6 గంటల నుంచి గంటన్నరపాటు నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల మహిళలు, యువత తదితరులు పాల్గొననున్నారు. కోటప్పకొండ, నాగార్జునసాగర్‌లలో విజయవంతంగా జరిగిన యోగా కార్యక్రమాల తరహాలోనే ఈ శిబిరాన్ని కూడా విశేషంగా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 13:**

బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్దఎత్తున ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివచ్చారు. పెన్షన్‌ల కోసం వృద్ధులు, వికలాంగులు,మహిళలు,ఉద్యోగాల కోసం యువత,సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు.అందరి నుంచి వినతులు,పిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.

# అపర సంజీవని సీఎంఆర్‌ఎఫ్..

**రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన, ఎమ్మెల్యే నసీర్..**



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 13:**

సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఆర్థిక అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. నగరంలోని షేక్ కరిమున్నీసా, చేవూరి రమాదేవి, కందుల శివసృజన్ రామిరెడ్డి వివిధ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆస్పత్రులతో చికిత్స తీసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం వీరందరూ అప్పులు చేసి, వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించగా వెంటనే స్పందించారు. బాధితుల వివరాలు తెలుసుకుని వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో షేక్ కరిమున్నీసాకు రూ. 1.49,538, చేవూరి రమాదేవికి రూ. 2,32,099, కందుల శివసృజన్ రామిరెడ్డికి 100280 మంజూరయ్యారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది పాలన ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా సాగిందని తెలిపారు. ఒక విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తిరిగి రాష్ట్రంలో ప్రగతికి బాటలు పడ్డాయని వివరించారు. యువత భవితకు సరికొత్త చిరునామాగా సాగిన ఏడాది సుపరిపాలనను ప్రజలందరూ పెద్ద మనసుతో దీవిస్తున్నారని పేర్కొన్నారు. మరింత సేవ చేసే విధంగా పాలన అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్స్ ముప్పవరపు భారతి, పోతురాజు సమత, వేముల జ్యోతి, శనక్కాయల రాజకుమారి, రిహానా తదితరులు పాల్గొన్నారు.

# ఏ బిడ్డను చదివించాలో తేల్చుకో

**- జగన్మోహన్ రెడ్డి, ప్రతి బిడ్డను చదివించమ్మా - చంద్రన్న**

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 13:**

ఒక బిడ్డను బడికి పంపితే రూ.15,000.. ఇద్దరు బిడ్డలను బడికి పంపితే ఆ తల్లికి రూ.30,000 సంవత్సరానికి. ఇస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీమతి భారతి రెడ్డి చెప్పారు, జగన్మోహన్ రెడ్డి చేయలేదు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసి చూపించారు,నాడు ఇద్దరు, లేదా అంతకన్నా ఎక్కువ బిడ్డలున్న తల్లికి జగన్మోహన్ రెడ్డి పరీక్ష పెట్టాడు.నీ బిడ్డలలో ఏ బిడ్డను చదివించుకుంటావో నువ్వే తేల్చుకో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నాడు. కన్నపేగు ఏ బిడ్డను ఎంచుకోగలదు. ఒకరికి మంచి, ఒకరికి చెడు చేయగలదా?? మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలు విని,? ఆ తల్లుల కన్నీటి బాధలు విన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.నీకు ఎంత మంది బిడ్డలుంటే ఆ బిడ్డలందరినీ చదివించే బాధ్యత నాది.ప్రతి బిడ్డను చదువించమ్మా. నీ బిడ్డలందరికీ ఒక్కరికీ రూ.15,000 వేలు నేను ఇస్తాను ఎన్నికల ప్రచారంలో అన్నాడు. 67 లక్షల మంది తల్లులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ఒక్కొక్కరికి రూ.15,000 వేలు చొప్పున ఆ తల్లుల అకౌంట్లలో జమచేసి చేతల్లో చూపించాడు. కానీ గాలి



మాటలు చెప్పే నాయకుడు ఇచ్చిన మాటను ఆ గాలికే వదిలేస్తే బాధ్యత తెలిసిన వాడిగా చంద్రన్న చేతల్లో చేసి చూపించాడు. సుపరిపాలన లోతొలిఅడుగు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం !



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీఓట్నం, జూన్,13:**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో ప్రధాన కార్యదర్శి కే టి ఎన్ వి మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో 72 రోజులు విజయవంతంగా పూర్తి అయినవి అని వర్షాలు పడే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మార్చి నెలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. డా. కొల్లూరి ఈ కార్యక్రమాన్ని గత తొమ్మిది సంవత్సరాలుగా కొంత మంది దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఇప్పటివరకు తొమ్మిది లక్షల ఖర్చు చేశామని డా. కొల్లూరి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి నిస్వార్థ సేవలను అందిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ను అభినందిస్తూ 9 సంవత్సరములుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు డా. కొల్లూరి.



## మాదకద్రవ్యాలు నివారిద్దాం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 13:**

మాదకద్రవ్యాలను నివారించి మెరుగైన సమాజాన్ని నిర్మించాలని ఎస్ఐ రవీంద్ర అన్నారు. శుక్రవరంనాడు ఈగల్ సెల్ సభ్యులతో కలిసి డ్రగ్స్ వద్దు అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని దీనివలన ఎందరో యువత చెడు మార్గంలో నడుస్తున్నారన్నారు. వ్యసనాలకు అలవాటు పడి తల్లిదండ్రులను ఇబ్బందులు గురి చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న యువతకు మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఈగల్ సేల్ సభ్యులు మాదకద్రవ్యాల నివారణపై కరపత్రాలు ముద్రించి ప్రజలలో అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. పిల్లల పట్ల తల్లితండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు వారి నడవడికను గమనించాలని చెడు మార్గంలో పయనిస్తున్న పిల్లలను, విద్యార్థులను మార్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఇన్చార్జి దుర్గాప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## వేటపాలెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్..

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 13**



వేటపాలెం నూతన ఎస్సైగా జనార్ధన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నల్లపాడు నుంచి వేటపాలెంకు బదిలీ. గతంలో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఈపురుపాలెం ఎస్సైగా పనిచేశారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై జనార్ధన్ తెలిపారు..

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసిర్ గారి ఆదేశాల మేరకు 8వ డివిజన్లో ఎల్బీనగర్ స్కూల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమం



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 13:**

విద్యార్థులందరికీ ప్రభుత్వం తరఫున ఉచిత పుస్తకాలు అందజేయడం జరిగింది అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కింద సన్నబియ్యంతో భోజనం ఈరోజు నుంచి ప్రారంభం కావడం జరిగినది జాగర్లమూడి శ్రీనివాసరావు గారు, కార్పొరేటర్ ఇర్రి ధనలక్ష్మి గారు, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శీను నాయక్ గారు, డివిజన్ అధ్యక్షులు జ్యోతుల జస్వంత్, జనసేన అధ్యక్షులు జడ సురేష్, టిడిపి,జనసేన ఇర్రి సాయి కూటమి నాయకులందరూ కూడా పాలుపంచుకోవడం జరిగింది.

## వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరణ



**వేటపాలెం, పెన్ పవర్ , జూన్ 13**

వేటపాలెం వ్యవసాయ శాఖ ఏవోగా సరిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరా ల నుండి బదిలీపై వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలలో అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎన్రోల్మెంట్ జరుగుతుందని ఆమె చెప్పారు. అలాగే రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని ఆమె తెలియజేశారు.

## నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేటపాలెం ,పెన్ పవర్,జూన్ 13**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ చేనేతపురి కాలనీలో వేటపాలెం ఎస్సై జనార్ధన్ శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, ఫోన్లకు వచ్చే ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలను తెలియజేయవద్దని, కార్యక్రమాలను పోలీసులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# రైల్వే జోన్, స్టేషన్ కు మహర్దశ

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

# జగన్ వర్సెస్ లోకేశ్ సోషల్ మీడియా వార్

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు. తనకు క్లాస్‌మేట్స్ ఉన్నారని, జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని అన్నారు.మహిళలను గౌరవించడాన్ని తాను చిన్నప్పటినుంచు నేర్చుకున్నానని, జగన్ మాత్రం కన్న తల్లితో పాటు సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని, న్యాయస్థానానికి లాగారని అన్నారు. వారిపై మీడియాతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో జగన్ ఐదేళ్ల పాలన ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు.

# అమరావతిపై వైఖరి మారలేదా...



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు.కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో..అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం..ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం.కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్థించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది.లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది.ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి.సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది. అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి.మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో..ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది.ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీపీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు.కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# షర్మిళకు సొంత పార్టీలోనే సెగ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్లు వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లారు, అధికార పార్టీని ఏమనకుండా... వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమర్శలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలిసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిభజన చేసిన మార్గదర్శకాలనే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నించకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చుంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# రైతుల అకౌంట్ లో ఏడు వేలు




**హైదరాబాద్ పెన్ పవర్:** రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు.దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోయే ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయుడు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపెనీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. %ఐజ, ఞ్రూ×% సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.

# ఫ్లాట్లు, ప్లాట్లు కొనేవారికి జరాభద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా.. అయితే అలాంటి వారికో ముఖ్య గమనిక. అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు ముఖ్య సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలో రిజిస్టర్ కాని ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ ఈ మేరకు కొనుగోలుదారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీలో నమోదు కాకుండా కస్టమర్ల నుంచి డిపాజిట్లు సేకరించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.కొన్నిచోట్ల ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్ల నుంచి డెవలపర్లు, బిల్డర్లు, ప్రమోటర్లు డిపాజిట్లు సేకరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ ఆమోదం పొందకుండానే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎలాంటి బుకింగ్‌లు, ప్రకటనలు, మార్కెటింగ్ చేయకూడదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 ప్రకారం.. భారత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని నియంత్రించడానికి, పారదర్శకతను పెంచడానికి, కొనుగోలుదారుల హక్కులను రక్షించడానికి రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలను ఏర్పాటు చేసింది. బిల్డర్లు, డెవలపర్లు కొనుగోలుదారులను మోసం చేయకుండా, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయడమే రెరా ఉద్దేశం. అలాగే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్లాన్‌లు, అనుమతులు, టైమ్‌లైన్ వంటి సమాచారాన్ని కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచడం కూడా రెరా పని.అలాగే అన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రెరాలో నమోదు చేయడం తప్పనిసరి. దీని ద్వారా బిల్డర్లు, డెవలపర్లు చట్టవిరుద్ధంగా డిపాజిట్ల సేకరణ చేయకుండా.. మోసాలను నివారించడమే లక్ష్యంగా రెరా పనిచేస్తుంది.

అలాగే ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో ఆలస్యం అయినా, లేదంటే నాణ్యతాపరమైన సమస్యలు ఉన్నా, ఒప్పంద ఉల్లంఘనలపై కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇలాంటి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం రెరా ఉద్దేశం. అలాగే నియమ నిబంధనలను అమలు చేసి, విశ్వసనీయతను పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రెరా చర్యలు తీసుకుంటూ ఉంటుంది.అలాగే కొనుగోలుదారులకు ప్రాజెక్టు వివరాలు, రిజిస్ట్రేషన్ స్థితి, చట్టపరమైన అనుమతుల గురించి స్పష్టమైన సమాచారం అందిస్తూ ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని నెలకొల్పడం, మార్కెట్లో విశ్వాసాన్ని పెంచడం రెరా ప్రధాన ఉద్దేశం.

ప్రాజెక్టును RERAలో నమోదు చేయకముందే డిపాజిట్లు తీసుకోవడం పూర్తిగా నిషేధం. ఇదే తరహాలో ప్రమోషన్, ప్రకటనలు, బుకింగ్‌లు కూడా చట్టానికి వ్యతిరేకం." ఏ %ూా =జు=ూా% ఛైర్మన్, సురేష్ కుమార్

ఇదే కాకుండా, వినియోగదారుల ఫిర్యాదులను %=జు=ూా% స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది.

ఇలాంటి మోసాల నుంచి మీరు ఎలా కాపాడుకోగలరు?

1. RERA వెబ్‌సైట్ (https://www.rera.ap.gov.in) ద్వారా ప్రాజెక్ట్ RERA నంబర్, లైసెన్స్ వివరాలు చెక్ చేయండి.
2. "ప్రీ-లాంచ్" పేరుతో అడిగే డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దు.
3. వ్రతపూర్వక ఒప్పందాలు లేకుండా ఏ డాక్యుమెంట్‌పై సంతకం పెట్టవద్దు.
4. ఒకసారి డబ్బు ఇచ్చాక సమస్యలు వస్తే RERA అధికారికంగా ఫిర్యాదు చేయండి.

వినియోగదారులకు సూచన

మీ డబ్బు, మీ భవిష్యత్తు %-% అవి మీ చేతిలోనే ఉంటాయి. సొంతింటి కలను నెరవేర్చాలంటే కచ్చితంగా బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవాలి. నమ్మకమైన, RERAలో నమోదైన డెవలపర్లను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధర, ఫాన్సీ ప్రకటనలు, ప్రీ లాంచ్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకండి. అది మీ గడచిన శ్రమ ఫలితాన్ని పోగొట్టే ప్రమాదం కలిగించవచ్చు.కొత్త ఇంటి కలను నెరవేర్చాలంటే ముందు అడుగు సరైనదిగా ఉండాలి. RERA లాంటి చట్టాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లే నిర్ణయాలు వివాదాల వల్యాత్రానికి దారితీస్తాయి. కనుక, మీ ఇంటి కలకు భద్రత కలిగించేలా, చట్టబద్ధంగా ముందుకు సాగండి. ఎందుకంటేఔ% చిన్న తప్పుఔ% గొప్ప నష్టానికి దారి తీస్తుంది!

## ఆ ఇద్దరూ జట్టులో లేరు..ఇంగ్లాండ్‌పై ఇండియా చిత్తుగా
# ఓడిపోతుంది: ఇంగ్లీష్ మాజీ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు వారం రోజుల్లో ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. ఈ మెగా సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 5 మ్యాచ్ ల సిరీస్ లో భారత్ కనీసం పోటీ కూడా ఇవ్వలేదని జోస్యం చెప్పాడు. పనేసర్ మాట్లాడుతూ.. “ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడకపోవడం ఇంగ్లాండ్ కు కలిసి వస్తుంది. భారత జట్టుకు వీరి అనుభవం మిస్ అవుతుంది. ప్రస్తుతం ఉన్న జట్టుకు ప్రతిభ ఉన్న అనుభవం లేదు. అనుభవం లేకుండా ఆడితే ఏమవుతుంది..? ఇంగ్లాండ్ ఎలా ఆడుతుందో మాకు తెలుసు. ఈ సిరీస్ లో భారత జట్టు కుప్పకూలే అవకాశం ఉంది”. అని పనేసర్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. ఈ సందర్భంగా గిల్ కెప్టెన్సీ గురించి మాట్లాడుతూ అతనికి మద్దతుగా నిలిచాడు. “ శుభమాన్ గిల్ మంచి కెప్టెన్ అవుతాడని నేను అనుకుంటున్నాను. అతను బాధ్యతతో బాగా బ్యాటింగ్ చేస్తాడని నేను అనుకుంటున్నాను” అని పనేసర్ అన్నాడు. గిల్ ఇప్పటివరకు 32 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 35 యావరేజ్ తో 1,893 పరుగులు చేశాడు. 25 ఏళ్ల శుభమాన్ టెస్టుల్లో తొలిసారిగా భారత జట్టుకు కెప్టెన్సీ చేయనున్నాడు. గత రెండు సీజన్ లుగా ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ జట్టును విజయవంతంగా నడిపించాడు.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**
1వ టెస్ట్: జూన్ 20–24 – హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జులై 2–6 – ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జులై 10–14 – లార్డ్స్, లండన్
4వ టెస్టు: జులై 23–27 – ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జులై 31–ఆగస్టు 4 – కియా ఓవల్, లండన్

## హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం.. WTC గెలవాలంటే సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ క్లైమాక్స్ కు వచ్చింది. సౌతాఫ్రికా ముందు ఆస్ట్రేలియా ఛాలెంజింగ్ టార్గెట్ సెట్ చేసింది. ఓవర్ నైట్ స్కోర్ 144/8 తో మూడో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. బౌలర్లు ఆధిపత్యం చూపిస్తున్న ఈ మ్యాచ్ లో సఫారీలు ఆసీస్ పేసర్లను తట్టుకొని టార్గెట్ ఛేజ్ చేయడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ రోజే మ్యాచ్ ఫలితం వచ్చినా ఆశ్చర్యం లేదు.


**హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం:**
8 వికెట్ల నష్టానికి 144 పరుగులతో మూడో రోజు ఆయను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ప్రారంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. 2 పరుగులు చేసిన లియాన్ కు రబడా ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనక్కి పంపాడు. ఇక ఆసీస్ ఇన్నింగ్స్ ముగుస్తుందనుకున్న సమయంలో చివరి వికెట్ కు స్టార్క్ (58), హేజల్ వుడ్ (17) అద్భుతంగా పోరాడారు. సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో ఆసీస్ ఆధిక్యం 275 పరుగులు దాటింది. స్టార్క్ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని జట్టు టాప్ స్కోరర్ గా నిలిచాడు.

చివరి వికెట్ రూపంలో కంగారు పెడుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మార్కరం విడగొట్టాడు. 17 పరుగులు చేసిన హేజల్ వుడ్ మార్కరం బౌలింగ్ లో ఔట్ కావడంతో వీరి భాగస్వామ్యానికి తెర పడింది. పదో వికెట్ కు స్టార్, హేజల్ వుడ్ జోడీ 135 బంతుల్లో 55 పరుగులు జోడించి జట్టుకు కీలక పరుగులు అందించారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబడా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి 3.. జాన్సెన్, ముల్డర్, మార్కరం తలో వికెట్ తీసుకున్నారు.

తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా.. 43/4 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం రెండో రోజు ఆట కొనసాగించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 57.1 ఓవర్లలో 138 రన్స్‌కే కుప్పకూలింది. ఫలితంగా ఆసీస్‌కు 74 రన్స్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది

## గౌతమ్ గంభీర్ తల్లికి గుండెపోటు.. స్వదేశానికి టీమిండియా హెడ్ కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇండియాకు పయనం అయ్యాడు. గంభీర్ తల్లి సీమా గుండెపోటుతో ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబంతో కలిసి ఉండటానికి భారత జట్టు ప్రధాన కోచ్ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇంగ్లీష్ జట్టుతో 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్ లో ఉన్న గంభీర్.. తన తల్లికి అనారోగ్యం కారణంగా ఇండియాకు చేరుకున్నాడు. ఇంగ్లాండ్ టూర్ లో జరగబోయే 5మ్యాచ్ ల సిరీస్ కు ముందు గురువారం (జూన్ 12) కెంట్ లోని బెకెన్ హామ్ లో జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో భారత జట్టుతో గంభీర్ లేడని పలు మీడియా సంస్థలు ధృవీకరించాయి.

ఇంగ్లాండ్‌తో భారత్ తమ తొలి టెస్టు జూన్ 20 న ఎడ్జ బాస్టన్ వేదికగా ఆడనుంది. ఈ మ్యాచ్ కు జరగబోయే మూడు రోజుల ముందు అనగా.. మంగళవారం (జూన్ 17) గంభీర్ తిరిగి భారత శిబిరంలో చేరే అవకాశం ఉందని తెలుస్తుంది. దీంతో శుక్రవారం (జూన్ 13) కెంట్‌లో ప్రారంభమయ్యే భారత ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ చూడటానికి 43 ఏళ్ల గంభీర్ అందుబాటులో ఉండట్లేదు. బౌలింగ్ కోచ్ మోర్న్ మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్‌చేట్ నాలుగు రోజుల పాటు జరగబోయే ఈ మ్యాచ్ కు అందుబాటులో ఉంటారు. ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ళు ఎలా రాణిస్తారో గమనించి.. గంభీర్ యునైటెడ్ కింగ్‌డమ్‌కు తిరిగి వచ్చిన తర్వాత అతనికి వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ఇండియా ఎ జట్టు తరఫున ఆడుతున్న ఎనిమిది మంది సీనియర్ ఆటగాళ్లు ఇప్పటికే ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడారు. రెండ టెస్ట్ మ్యాచ్ లు డ్రాగా ముగిశాయి. టెస్ట్ సిరీస్‌కు ముందు గంభీర్, కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తుది జట్టును అంచనా వేయడానికి ఈ మ్యాచ్ ఆటగాళ్లకు కీలకం కానుంది. కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్, యశస్వి జైస్వాల్ ఇంట్రా-స్క్వాడ్ గేమ్‌లో ఎక్కడ ఆడతారో ఇంకా తెలియలేదు.



## భూల్ చుక్ మాఫ్ కోసం వామికా చేసిన మార్పు అభిమానులను ఆశ్చర్యపరిచింది






## అంజలి గ్లామరస్ లుక్‌లో అబ్బురపరిచింది

# మగాళ్లు అలా చూడటం ఆస్వాదిస్తానంటోంది!

వివాహం పై ఎవరి అభిప్రాయం వారిది. ఇండస్ట్రీలో పెళ్లి చేసుకోని సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. పెళ్లికి చేసుకుని విడిపోయిన రాంగోపాల్ వర్మ, పెళ్లి చేసుకుని పెళ్లి చేసుకోవద్దని యువతకు సలహాలిచ్చే పూరి జగన్నాథ్ బ్యాచిలర్ లైఫ్ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటారు. కొన్నాళ్లు ఉండిపోయే జీవితానికి పెళ్లి అవసరం లేదని ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. ఇదే తరహాలో హరీష్ శంకర్ కూడా ఓ సందర్భంలో మాట్లాడారు.వీళ్ల వ్యాఖ్యల్ని సమర్థించిన వారు చాలా మంది ఉన్నారు. వీళ్లలో మహిళా సెలబ్రిటీలు మినహాయింపు కాదు. పెళ్లి లేకుండా ఉన్న నటీమణులు చాలా మంది ఉన్నారు.

అందులో బాలీవుడ్ నటి దివ్యా దత్ ఒకరు. ఇటీవలే ఆమె 40 ఏళ్లు వచ్చినా ఇంకా పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనే ప్రశ్న ముందుకెళ్లింది. అందుకు ఆమె ఇలా స్పందించింది. మంచి వ్యక్తిదొరికితే వివాహం చేసుకోవడం మంచిదే.అదే పెళ్లి లేకపోతే జీవితం ఇంకా అందంగా ఉంటుందని నమ్ముతాను. అందుకే పెళ్లికంటే మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం మంచిదని చెబుతాను. నాపై చాలా మంది పురుషులు శ్రద్ధ పెడుతుంటారు. నన్ను తదేకంగా చూస్తుంటారు. నేను వాటిని ఆస్వాదిస్తాను. కానీ అక్కడ కరెక్ట్ అయితేనే రిలేషన్ ఉండాలి. ఒక వ్యక్తి మీ చేయి పట్టుకుని ఉంటాడని భావించాలి. నమ్మాలి.ఒకవేళ అలా జరగలేదంటే పరిస్థితి ఏంటి? అందుకే నా కోసం నేను ఉన్నా. నాతో ప్రయాణం చేసే సహచరుడిగా ఉండటానికే ఇష్టపడతా. అలా లేకపోయినా నేన సంతోషంగా ఉండగలను. నా ప్రాణ స్నేహితుడు అందంగా ఉండి ఎందుకు పెళ్లి చేసుకోలేదు? అంటే ఆ స్టేజ్ ఎప్పుడో దాటిపోయానని చెప్పా – అంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com